
# జిల్లా వైద్య,ఆరోగ్య శాఖలో
# ప్రకంపనలు



2 లో..

**భూపాలపల్లి, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి వైద్య ఆరోగ్య శాఖ అధికారి సంతకంను ఫోర్జరీ చేసి స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామక పత్రాలను జిల్లాకు చెందిన ఓ ఉద్యోగి నిరుద్యోగ యువతికి ఇవ్వగా కలకలం రేపింది. అట్టి పత్రాలతో ఉద్యోగం కోసం వెళ్లిన యువతికి ఇచ్చిన నియామక ఉత్తర్వుల కాపీ నకిలీది అని తేలటంతో వివాదంగా మారింది.

## ఫోర్జరీ దందాపై ఇంటిలిజెన్స్ విచారణ




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 4, జూన్, 2023 16 పేజీలు


## రైతు శ్రేయస్సే రాష్ట్ర అభివృద్ధికి నాంది : ఎర్రబెల్లి

16లో..


















# జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో ప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి..)

కాగా ఈ తతంగంను వార్త జాతీయ దిన పత్రికలో ఫోర్జరీ సంతకంతో ప్రభుత్వ ఉద్యోగం అనే శీర్షికన శనివారం వార్త ప్రచురించబడింది. ఈ విషయంపై పోలీస్ ఇంటిలిజెన్స్ విభాగంకు చెందిన అధికారులు విచారణ చేపట్టారు. ఫోర్జరీ సంతకాలతో ఉద్యోగ నియామకం పత్రాలను నిరుద్యోగ యువతికి ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగి విషయంలో విచారణ కొనసాగుతున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి స్వరూప 100 పడకల ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి నకిలీ నియామక ఉత్తర్వు కాపీని కొంత సొమ్ము తీసుకోని అందజేసినట్లు సమాచారం. ఈ దందా జరిగిందనేది వాస్తవం అయినప్పటికి నియామక ఉత్తర్వు కాపీ జిరాక్స్ ఉన్నందున సదరు ఉద్యోగిపై చట్ట పరంగా చర్యలు తీసుకునే అవకాశం లేదని, ఒరిజినల్ కాపీపై డిఎంఅండ్‌హెచ్ఓ సంతకం చేస్తే పోలీసులకు పిర్యాదు చేస్తామని ప్రకటించటం జరిగింది. వాస్తవానికి డిఎంఅండ్‌హెచ్ఓ సంతకంను ఫోర్జరీ చేసిందనేది వాస్తవం అయినప్పటికి ఒరిజినల్, జిరాక్స్ పేరుతో మాటలు మార్చటం పట్ల సంబందిత శాఖ ఉన్నతాధికారిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో 100 పడకల ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకం విషయంలో అప్పటి సూపరెంటెంట్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకున్న సంగతి విధితమే. కాగా ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో జరిగిన కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ నియాకం విషయంలో పలుమార్లు జయశంకర్ భూపాలపల్లి డిఎంఅండ్‌హెచ్ఓపై పలు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో కలెక్టర్ స్వయాన విచారణ చేపట్టి పారదర్శకంగా నియామక ప్రక్రియ జరపాలని ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికి నియామకం విషయంలో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వ్యక్తం చేయటం జరిగింది. అంతే కాకుండా కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న కొంత మంది ఉద్యోగ నియామకాల విషయంలో నిరుద్యోగుల నుండి పెద్ద మొత్తంలో వసూలు కార్యక్రమం చేపట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో సమగ్ర విచారణ చేపడితే అసలు వాస్తవాలు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఫోర్జరీ సంతకాల విషయం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# ఘనంగా రైతు దినోత్సవం



కురవి, జూన్3, ప్రభాతవార్త

దేశానికి అన్నంపెట్టే రైతే రాజు అని జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ రైతుపక్షపాతి అని అనేక రైతుసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టటని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రమేష్, సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, ఎంపిటిసి గుగులోతు జ్యోతి, బస్స శ్రీనివాస్, అల్లూరి రామరాజు, సర్పంచ్‌లు జీవన్, కట్ల సుమలత, కోఆప్షన్ సభ్యురాలు షేక్ యాకుబి, ఎంపిటిసి అర్జున్, నాయకులు కిషన్‌నాయక్, అనిల్‌రెడ్డి, పత్తి వెంకన్న, ఏఈవో రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా రైతు దినోత్సవం

**-మణుగూరు రైతు వేదికల్లో ప్రత్యేక సమావేశం, పలువురు రైతులకు సన్మానం**

**-రైతులందరితో సామూహిక భోజనాలు**

**-అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం**

**-మణుగూరు జడ్పీటీసీ పోశం, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి**



*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3:*

మణుగూరు మండలంలో తెలంగాణ రైతు దినోత్సవము శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మణుగూరు మండలం గుట్టమల్లారం, తిర్లాపురం గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత రైతులు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లపై రైతు వేదికల వద్దకు డప్పు చప్పులతో ఊరేగింపుగా వచ్చి రైతు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు సామూహిక భోజనం చేశారు. రైతు వేదికలను మామిడి తోరణాలు, అరటి చెట్లు, ఆకులతో అలంకరించారు. అనంతరం జరిగిన రైతు సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన కల్పించి ఎంత మంది రైతులు రైతు బంధు పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారు. మండలంలో రైతు భీమా ద్వారా పరిహారం పొందిన రైతుల వివరాలు తెలిపారు. పలువురు రైతులను ఘనంగా సన్మానించారు. రైతు సమావేశాల్లో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావులు పాల్గొని మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని, రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహం అందజేస్తుం దన్నారు. ఈ కార్యక్రమం లో మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ జి.శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వ రరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దొండేటి రామ్మో హన్‌రావు, సర్పంచ్‌లు ఏనిక ప్రసాద్, బచ్చల భారతి, రజిత, జంపేశ్వరి, ముత్తయ్య, కృష్ణవేణి, జ్యోతి, కామరాజు, సతీష్, తిరువతమ్మ, రాంబాబు, రామకృష్ణ, సావిత్రి, ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు కోటేశ్వరరావు, రామారావు, లక్ష్మయ్య, సరిత, సమ్మక్క, రమ్య, బాబురావు, రైతు బంధు కో ఆర్డినే టర్ ఆర్.వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జావీద్ పాషా, ప్రభుత్వ అధికారులు, రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలించాలంటూ ధర్నా చేపట్టిన రైతులు

లారీల కొరతను నివారించాలి

నెల రోజులు గడసున్నా కదలని ధాన్యపు బస్తాలు

మా ఘోష ప్రభుత్వానికి పట్టదా అంటూ రైతుల ఆవేదన ?



ఏటూర్‌నాగారం, జూన్ 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ధాన్యం తరలించాలంటూ శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మరియు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు లు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు ధాన్యాన్ని కొనుగోలు సెంటర్‌లకు తరలించి నెల రోజులు గడుస్తున్నా లారీల కొరత సాకుతో ఎక్కడికక్కడే ధాన్యపు బస్తాలు నిల్వ ఉండటంతో రైతులు ఆందోళనకు గురువుతున్నారని, వెంటనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలని, లారీల కొరతను నివారించి, ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించడం ఒక ఎత్తు అయితే పంట అమ్ముకోవడం రైతులకు కత్తి మీద సాములా మారిందన్నారు. రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెప్పుకుంటున్న తెలంగాణ తెలంగాణ ప్రభుత్వం వెంటనే రైతుల కష్టాలను గుర్తించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ధాన్యం సెంటర్ల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఒక పక్క తర్వలో వర్షాలు రానున్నాయంటూ రైతులు తీవ్ర ఆందోళనకు గురువుతున్నారని అన్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు మరియు తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం రైతులు ఐటిడిఏ ఏపీవో వసంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు వడకాపురం సారయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, వావిలాల ఎల్లయ్య, సామర్తి మనోజ్, జాడి అమ్మయ్య, ఉచిత రాజప్ప, గౌరమ్మ, బాబు, వావిలాల రవీందర్, ప్రసాద్, రాజబాబు, తులసీరామ్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్పలు చెప్పడం తప్ప చేసిందేమి లేదు



మరిపెడ, జూన్3, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తామని గొప్పలు చెప్పడం తప్ప ప్రజలకు చేసిందేమి లేదని ఖమ్మం ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని తానంచర్ల గ్రామంలో పాశం గొపయ్య తల్లి పాశం నర్సమ్మ సంతాపసభకు ఆయన హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు మారుతాయని ప్రజలు కలలు కన్నారని ఆ కలలను కేసీఆర్ కుటుంబమే అనుభవిస్తుందన్నారు. రైతులకు నష్టపరిహారం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్‌ను గద్దె దింపే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, పాశం నరేష్‌రెడ్డి, సీత వీరభద్రం, ఐలమల్లు, తాజుద్దీన్, అజీజ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

పినపాక ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వ్యవసాయ అధికారులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పినపాక ఆధ్వర్యంలో శనివారం రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో గల పినపాక, ఇ బయ్యారం, జానంపేట రైతు వేదికలలో కార్యక్రమానిన నిర్వహించారు. మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిలుపు మేరకు రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఉత్తమ 15 మంది రైతులను ఎంపిక చేసి పిఏసిఎస్ అధ్యక్షుడు రవి శేఖర్ వర్మ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. వ్యవసాయ సాగు విధానంలో వారు అవలంబించిన నూతన విధానాల గురించి మండల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకుగాను, ప్రాథమిక వ్యవసాయ సంఘం తరపున ఆదివిధంగా వ్యవసాయ అధికారుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, వైసీపీ కంది సుబ్బారెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ పొనుగోటి భద్రయ్య, మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, స్థానిక సర్పంచులు గొగ్గల నాగేశ్వరరావు, రజిని, బాడిషా మహేష్, ఎంపీటీసీలు చింత పంటి సత్యం, కాయం శేఖర్, పోలిశెట్టి హరీష్, స్థానిక తహసిల్దార్ చల్ల ప్రసాద్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, సంఘ డైరెక్టర్లు, సంఘ సీఈఓ సునీల్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# వడదెబ్బతో యువ రైతు మృతి

**- ఎమ్మెల్యే పరామర్శ**

**చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త**

వడదెబ్బ తగిలి ఓ యువ రైతు మృతిచెందిన సంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో శనివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పరకాల కొమురయ్య కుమారుడు పరకాల రాజు(38) వ్యవసాయ కూలి పనులకు వెళుతూ కుటుంబాన్ని పోషించుకునేవాడన్నారు. ఈ క్రమంలో రోజు మాదిరిగానే శనివారం పొలం పనులకు వెళ్లి రాగా వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురయ్యాడన్నారు. వెంటనే ఆసుపత్రికి తరళిస్తుండగా ఆరోగ్యం విషమించి





మృతిచెందాడన్నారు. మృతుని భార్య స్వప్న, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా యువ రైతు ఇలా వడదెబ్బ తగిలి మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. చేతికంది ఓ ఇంటి వాడైన కుమారుడు ఇలా మృతిచెందడంతో తండ్రి, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు పేర్కొన్నారు.

**చెన్నారావుపేటలో..**

ఇట్టి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే చెన్నారావుపేట గ్రామానికి చేరుకున్నారు. యువ రైతు మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యువకుడి మృతి దురదృష్ణకమన్నారు. ప్రభుత్వ పరంగా సహకారం అందేలా చూస్తామని పేర్కొన్నారు. వీరి వెంట టిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, జున్నుతుల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, సాదు నర్సింగరావు తదితరులు ఉన్నారు.

# కార్పొరేట్ స్థాయి విద్యకు గ్రామస్థులు సహకరించాలి

**చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త**

మెరుగైన ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో భలోపేతం చేసేందుకు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, సామాజిక వేత్తలు, యువకులు సహకరించాలని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం హైస్కూల్ హెచ్ఎం జె.ఉమారాణి ధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలతో వాడవాడన తిరుగుతూ ప్రాధాన్యతను వారికి



వివరించారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాల పనితీరు వివరిస్తూ విద్యార్థులు సాధించిన ఫలితాలపై వారు వివరించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. ఇందుకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయిస్తున్నందున తల్లిదండ్రులు సైతం తమవంతు బాధ్యతగా పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దమే తమ లక్ష్యమన్నారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాలను మరింత పటిష్టం చేస్తామన్నారు. కాగా ఇందులో పాల్గొన్న సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఎంపిపి విజేందర్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ కాసాని రవి, ఉపసర్పంచ్ కాసాని రమేష్, చింతకింది అశోక్‌లు తమవంతు బాధ్యతగా వారు గ్రామస్తులకు విజ్ఞప్తి చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గోపాల మిత్రులను పశుసంవర్ధక శాఖ ఉద్యోగులుగా గుర్తించాలి

**-తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సంఘం అధ్యక్షుడు: మారబోయిన రవీందర్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ఇరవై మూడు సంవత్సరాల నుండి గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్నటువంటి పదిహేను వందల ముప్పై మం, గోపాల మిత్రులను పశుసంవర్ధక శాఖలో శాశ్వత ప్రతిపాదికన విలీనం చేస్తూ కనీస వేతనాలు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సంఘం అధ్యక్షుడు మారబోయిన రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చల్వాయి గ్రామంలోని రైతు వేదిక వద్ద మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి



గోపాల మిత్రులకు కనీస వేతనాలు ప్పించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గత 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, అందుకు సహకరించాలంటూ మంత్రి సత్యవతి రాథోడ్‌కు గోపాల మిత్రుల బాధలను వివరించారు. ముఖ్య మంత్రి దృష్టికి తీసుకుశెల్లి గోపాల మిత్రులకు న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి తెలిపారని రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హారిక, పలువురు గోపాల మిత్రులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### వడదెబ్బ తగిలి వ్యక్తి మృతి

**రఘునాథపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :**



వడదెబ్బ తగిలి వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులుతెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఫతేషాపూర్ గ్రామానికిచెందిన గుగ్గిళ్ల శ్రీనివాస్ (46) అనే వ్యక్తి ఆటో నడుపుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో రోజువారి మాదిరిలాగే ఇంటినుంచి ఆటో తీసుకుని బయలుదేరిన శ్రీనివాస్ వడదెబ్బ తగిలి మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

### ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**-ముఖ్యఅతిధులుగా పాల్గొన్న జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవిందునాయక్, ఐటీడీఏ పీఓ అకింత్**




**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవంపై ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతు దినోత్సవం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రైతుబంధు సమితి ములుగు, భూపాలపల్లి జిల్లాల కోఆర్డినేటర్ పళ్ళ బుచ్చయ్య అధ్యతన నిర్వహించగా ముఖ్యఅతిధులుగా ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవిందునాయక్, ఐటీడీఏ ఏటూరునాగారం పీఓ అకింత్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. పీఓ అంకిత్ ఆధ్వర్యంలో జిల్లా మండల స్థాయి అధికారుల సమక్షంలో రైతు దినోత్సవంపై పలు రేకాల పంటల సాగుపై విచారణతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బొల్లె భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎమ్మార్వో మహమ్మద్ సలీం, ఎంపీడీఓ పనిచంద్ర, ఏఈఓ కళ్యాణి, ఎస్ఐ సురేష్, ఆర్ఐ గణేష్, డిప్యూటీ తహసిల్దార్ రామ్‌సింగ్, ఎంపీఓ రామకృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, సర్పంచులు నారాయణ, మౌనిక, శారద, ఎంపీటీసీ అలెం నరసక్క, సర్పంచ్ ఆలం ప్రభాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కావేరి చిన్ని కృష్ణ, బిఆర్ఎస్ సెల్ అధ్యక్షుడు మాఊరి వెంకటయ్య, ఉపాధ్యక్షులు, సిలుమల రాంబాబు, మండల ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

**వెంకటాపూర్, జూన్ 3, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం విద్యాపరంగా కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ అన్నారు. రామంజపూర్ యుపిఎస్‌లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు పల్లె వెంకట శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టి మన ఊరు మన బడి పేరుతో అభివృద్ధి పనులు చేపడుతుందని తెలిపారు. మండల నోడల్ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రం ఇస్తూ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దలు బుర్ర సమ్మయ్య గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ రామక్రిష్ణ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ వీరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌అండ్‌బి ఈఎన్‌సి అధికారిని కలిసిన సీతక్క

**ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :**



ఆర్ అండ్ బి ఈఎన్‌సి రవీందర్ రావును ములుగు ఎమ్మెల్యే సీతక్క శనివారం కలిశారు. ఈ సందర భ్ంగా టెండర్లు పూర్తయి పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తే కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించక పోవడంతో మారుమూల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్తగూడ మండలం ముష్మి నుండి గంగారం మండలం దుబ్బగూడెం వరకు నూతన రోడ్డుకు 30 కోట్లు కన్నాయిగూడెం మండలం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ముప్పనపల్లి వయా బోరుగూడెం వరకు నిధులు మంజూరు అయినా ఫారెస్టు క్లియరెన్స్ లేక పనులు ఆగిపోవడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున ముప్పనపల్లి రోడ్లకు కనీస మరమ్మతులు చేపట్టేందుకు ఒక్కొక్క రోడ్డుకు ముష్మి రోడ్డుకు రూ. 30 లక్షలు, ముప్పన పల్లి రోడ్డుకు రూ. 30 లక్షలు మంజూరు చేయాలని ఆమె కోరారు.

### ఎల్.ఐ.సి ఒరిజినల్ బాండు, భూమి పట్టా దస్తావేజులు పోయినాయి

ఎల్.ఐ.సి ఒరిజినల్ బాండ్లు భూమి పట్టా దస్తావేజులు పోయినాయని మండల కేంద్రలోని గుణిపర్తి గ్రామానికి చెందిన మోరే భద్రయ్య తండ్రి అంకుష్ శుక్రవారం విలేకర్ల మావేశంలో తెలిపాడు. సిద్ధిపేటలో పనులు ముగించుకుని బస్సులో ప్రయాణిస్తున్న సమయములో ఎల్కతుర్తి హాసన్‌పర్తి మార్గ మధ్యలో ఎల్ ఐసి బాండ్లు విలువైన భూమి డాక్యూమెంట్లు 350 రూ.లతో పాటు బాండ్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు (పేపర్లు) 16874.2021 నుండి29.06.2021.రిజిస్ట్రేషన్ నం.4506/2010 తేది 5.8.2020కి సంబంధించిన రిజిస్ట్రేషన్ పేపర్లు పోయినాయి. ఈ విషయంపై ఎల్కతుర్తి హసన్పర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది నాయొక్క రిజిస్ట్రేషన్ పేపర్లు ఎవ్వరికైనా దొరికినచో తగిన పారితోషకము ఇవ్వబడును కావున దయచేపి ఫోన్ నం 8555933890, 90102 92169 లకు ఫోన్ చెయ్యగలరనీ విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా రైతు దినోత్సవ వేడుకలు

**-ఆకట్టుకున్న ఎడ్ల బండ్ల ర్యాలీలు..**

**- డప్పు చప్పుళ్ల నడుమ ఆకట్టుకున్న ఆటపాటలు**



**కాటారం, జూన్ 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో గల రైతువేదికలలో అంగరంగ వైభవంగా రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతులు ఎడ్లబండ్ల ర్యాలీలు నిర్వహించి ఆకట్టుకున్నారు. డప్పు చప్పుళ్ల నడుమ కళాకారుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రం అవతరించిన నాటి నుండి ప్రస్తుతం వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలలో జరిగనటువంటి అభివృద్ధిని గురించి వివరించారు. ఈకార్యక్రమాలలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్, జిల్లా క్రీడా అధికారిణీ సునీత, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ, మండల హార్టికల్చర్ అధికారి రమేష్, రైతు వేదికలకు కేటాయించిన జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపిటీసీలు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు, రైతుబంధు సభ్యులు, గ్రామ కో-ఆర్డినేటర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయా శాఖ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

**మల్హర్‌లో..**

మండలంలోని తాడిచర్ల, కొయ్యూరు, రుద్రారం రైతు క్లస్టర్ పరిధిలో గల రైతు వేదికలల్లో మండల వ్యవసాయ శాఖ




ఆధ్వర్యంలో డప్పు కళాకారులతో ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు, రైతులతో భారీ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన రైతుబంధు, రైతు భీమా తదితర సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, రైతు సమన్వయ మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, కో-ఆప్షన్ మెంబర్ ఆయూబ్ ఖాన్, సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, గోనె పద్మ, సిద్ధి లింగమూర్తి, ఇనగంటి విజయ, పలిగంటి మమత-నర్సయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు మల్కా రాజేశ్వర రావు, మాచర్ల సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజ్మీర సమ్మయ్య, దేవరనేని రాజేశ్వర్ రావు, కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, రైతు వేదిక స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ నరసింహమూర్తి, ఏఓ మహేష్ యాదవ్, ఏఈఓలు దుర్గా ప్రసాద్, మనీషా, శిరీష, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, నాయకులు అక్కపాక సమ్మయ్య, బూడిద మల్లేష్, పులిగంటి రామన్న, అన్నంనేని మధు, రైతు సమన్వయ సభ్యులు, నాయకులు, సీసీలు, విఓఏలు, ఏఎన్ఎంలు, రైతులు పాల్గొన్నారు.

**మహాముత్తారంలో..**

మహాముత్తారం రైతు వేదికలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా 10సంవత్సరాలలో మండలంలో ఇచ్చిన రైతుబంధు, రైతు భీమా, ఆయిలత్ పామ్ పంటపై ఇచ్చిన సబ్సిడీ, 2014పంట రుణ మాఫీ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర రావు, పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్, వైస్ ఛైర్మన్ అనిల్ రెడ్డి, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ మార్క రాము, ఏఓ సతీష్, ఎంపిఓ శ్రీనివాస్, గ్రామ రైతు కన్వీనర్లు, ఏఈఓలు పుష్పలత, ఆస్మ, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాటారం వార్త



## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీధర్‌బాబు

**మహాముత్తారం, జూన్ 3, ప్రభాతవార్త**

మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఇటీవల వివాహం అయిన కృష్ణవేణి-గోపాల్ నాయక్ వధూవరులను ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదం పట్ల ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా దిగ్భ్రాంతి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3:**

ఒరిస్సా రాష్ట్రంలోని బాలసోల్ జిల్లా బహనాగ రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పి కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం జరగడం పట్ల ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. రైలు ప్రమాదం అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని, ఈ ఘోర ప్రమాదంలో పలువురు మృత్యువాత పడటంతోపాటు మరెందరో తీవ్రగాయాలపాలు కావడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రమాదంలో ప్రణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు రీతిలో ఆదుకుని వారికి భరోసా కల్పించాలని ఆయన కోరారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.




## సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించ వచ్చు

**-అడవిముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి**

**-రేగులగూడెంలో సీసీ కెమెరాలపై అవగాహన**

**మహాముత్తారం, జూన్ 3, ప్రభాతవార్త**

సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించ వచవ్చని మహాముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి అన్నారు. శనివారం మండలంలోని రేగులగూడెం గ్రామంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలను గ్రామాలలోని ప్రధాన కూడలల్లో పెట్టుకోవడం వలన నేరాల తగ్గుముఖం పట్టే అవకాశాలు ఉంటాయని అన్నారు. గ్రామంలో నేరపూరిత వాతావరణం ఉండకుండా ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా సీసీ కెమెరాలు దోహద పడుతాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కోసం ముందుకు రావాలని వారికి ఎస్ఐ సుధాకర్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దేవేందర్ రెడ్డి, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు, కిరాణ దుకాణ వ్యాపారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయాలన్నదే సిఎం కేసిఆర్ లక్ష్యం



**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి**

**-పలిమెలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు**

**పలిమెల, జూన్ 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పలిమెల మండలంలోని రైతు వేదికలో శనివారం మండలంలోని రైతులతో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎడ్లబండ్లతో రైతులతో ర్యాలీ తీయించారు. దశాబ్ది కాలంలో తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలైన రైతు బంధు, రైతు భీమా, యాంత్రీకరణ, పంటల విస్తీర్ణం, పంట మార్పిడి, నూనెగింజల పంట గురించి ఏఈఓ పృథ్వీరాజ్ రైతులకు వివరించారు.

ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాకారం అయ్యాకనే వ్యవసాయానికి పండగలా గుర్తింపు వచ్చిందని అన్నారు. రైతును రాజు చేయాలన్నదే ముఖ్యమంత్రి కేసిఆర్ స్వప్నమన్నారు. రూతుబంధు, రైతు భీమా, 24గంటల ఉచిత విద్యుత్ పథకాలతో మన రాష్ట్రం దేశానికే ఆదర్శమన్నారు. మునుముందు రైతుల కోసం మరినఇ్న సంక్షేమ పథకాలు ఉంటాయని, కావున రానున్న రోజుల్లో కేసిఆర్‌కు అండగా నిలువాలన్నారు. ఈకార్యక్రమంలో పలిమెల, మోదేడు, నీలంపల్లి సర్పంచ్‌లు జవ్వాజి పుష్పలత-తిరుపతి, చీడెం నాగయ్య, రేగ నరేష్, మండల ప్రత్యేకాధికారి, డిఎల్‌పిఎ సుధీర్ కుమార్, రైతు వేదిక స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి, పిఏసిఎస్ సిఈఓ కుమ్మరి రాజబాపు, సొసైటీ డైరెక్టర్ పీర్ల శ్రీనివాస్, ఏపిఓ సునీత, ఐకెపి సీసీ స్వామి, ఏపిఎం రవి, టిఏలు, పంచాయతీ కార్యదర్శులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## హాజ్ యాత్రికుల అవేర్నేస్ కోసం డైరీ ఉపయుక్తం

**-డైరిని ఆవిష్కరించిన మంత్రులు మహామూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

హజ్ యాత్రికుల సందేహాల నివృత్తి కోసం, అధికారుల, హాజ్ బోర్డ్ చైర్మన్ అండ్ సభ్యుల ఫోన్ నెంబర్లు, సలహాలు సూచనలతో కూడిన అందరి ఫోన్ నెంబర్లతో హాజ్ పిల్ గ్రిమ్స్ 2023 డైరిని మంత్రులు మహమద్ అలీ, తలసాని శ్రీనివాస్ యదవ్‌లు హైదరాబాద్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హజ్ యాత్రికుల కోసం విమాన రాకపోకలు, మక్కా అండ్ మదీనా సందర్శనకు చెందిన ప్రాంతాల అధికారులు, పలు వైద్యశాలలు, బులెన్స్‌లు, తెలంగాణ రాష్ట్ర హజ్ బోర్డు చైర్మన్, బోర్టు కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా హాజ్ బోర్డు కమిటిల సభుప్యలు, చైర్మన్లు, ఉన్నతాధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన వివరాలను పొందుపరచడం అబినందనీయమన్నారు. ఆధ్యాత్మికులకు హాజ్ యాత్రకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హాజ్ బోర్డ్ చైర్మన్ మహమ్మద్ సలీం, సభ్యులు బారాసా ఖమ్మం 23వ డివిజనన కార్పొరేటర్ షేక్ మక్బూల్, ఐఎఫ్ఎస్ ఉల్లా, ఇర్ఫాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ

## : దాస్యం వినయ్ భాస్కర్






ప్రభాతవార్త -హన్మకొండ

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛీఫ్ విప్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సాగు దండగ అయితే నేడు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ పండగ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం 9 ఏళ్లఓ కోటి ఎకరాలకు సాగునీరు అందించి దేశానికి ఆదర్శంగా నిలిచింది. రైతన్నకు పెట్టుబడికి 10000 సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. రైతుబంధు, రైతుభీమా అందిస్తున్న రైతు నేస్తం తెలంగాణ సర్కార్. మిషన్ కాకతీయతో చెరువులకు పునర్జివనం అందించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వామని అన్నారు. వ్యవసాయ అధికారుల నియామకం, నకిలీ విత్తనాలు అరికట్టడం, రైతు వేదికల నిర్మాణం, ప్రాథమిక సహకార సంఘాల బలోపేతం వంటి రైతు నేస్తం కేసీఆర్ ప్రభుత్వామని ఆయన అన్నారు. రైతులందరికీ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు దినొత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నాడు రైతులకు కరెంట్ కోతలు ఉంటే, నేడు 24 గంటల ఉచిత కరెంట్ తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. నాడు రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటే, నేడు పాడిపంటలతో రైతులు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు. ఈ దేశంలో రైతు అంత గొప్పవారు మరెవరు లేరు అన్నారు. అందరికీ అన్నం పెట్టే రైతన్న ఆనందంగా ఉండటమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతు బిడ్డ కాబట్టే కేసీఆర్ రైతు అనుకూల సంక్షేమ కార్యక్రమాలతో పాటు తెలంగాణలో సాగును పండుగ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణను బీడు భూములను సస్యశ్యామలం చేసిన మహానీయుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. శనివారం రైతులతో గడపడం ఎంతో సంతోషంగా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, డీసీసీ భారీ, ఆర్డీవో వాసు చంద్ర, ఎంఆర్ఓ కిరణ్, పిఏసిఎస్ చైర్మన్ వనం రెడ్డి, కార్పొరేటర్లు మమిండ్ల రాజు, సంకు నర్సింగ్, ఇండ్ల నాగేశ్వర్‌రావు, సంపత్ రెడ్డి, నార్లగిరి రమేష్, సుంచు కృష్ణ, సీఐలు రాజే, వేణు, ఏఐ శ్రీధర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు, గ్రామ కో ఆర్డినేటర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.






## రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### -వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

రాయపర్తి, జూన్ 3, ప్రభాతవార్త

వ్యవసాయ రంగంలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చేందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శనివారం మండలంలోని మొరిపిరాల క్లస్టర్ రైతు వేదిక భవనం వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ సంక్షేమానికి ఎన్నో విధాల కృషి చేస్తూ రైతుల వెన్నంటి నిలిచిందన్నారు. వరంగల్ జిల్లా సెక్టార్‌లో 2014 కు ముందు లక్షా 77 ఉకరాలకు మాత్రమేనని నేడు 3 లక్షల పదిహేను ఎకరాల్లో పంటలు పండిస్తున్నామంటే 9 సంవత్సరాలలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తూ ఎంతో ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల రైతులు, మహిళాలు భారీ ఎత్తున, ట్రాక్టర్‌లు, కోలాటాలతో ర్యాలీగా రైతు వేదిక వద్దకు వచ్చి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో రాష్ట్ర సాధన నుంచి నేటా వరకు పదేండ్లకు చేరుకున్న తరణంలో వ్యవసాయ రంగంలో ప్రవేశ పెట్టిన పథకాల గురించి చర్చ జరిపి మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానా జీ, క్లస్టర్ ఇంచార్జి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జెడిఏ ఉషా దయాల్, డిఆర్డివోపిడి సంపత్ కుమార్, ఏసిపి శ్రీనివాస్ రావు, మండల స్పెషల్ ఆఫీసర్ నరేష్ కుమార్ నాయుడు, ఎంఈఓ నోముల రంగయ్య, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, సర్పంచ్‌లు లేతకుల సమతి యాదవ రెడ్డి, గుడెల్లి శ్రీలత శ్రీనివాస్, కుమారస్వామి, వెంకట్రం, యాదమ్మ, భద్రు నాయక్, వనాజలక్ష్మి నారాయణ, పరుపల్లి సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల రైతు కో ఆర్డినేటర్‌లు, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## 13నుంచి కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 3 ప్రభాతవార్త :

కేయూ పరిధిలోని డిగ్రీ రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు జూన్ 13నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచా ర్య పి.మల్లారెడ్డి తెలిపారు. మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో చూడ గల రని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

## జూలై 5నుంచి పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 3 ప్రభాతవార్త :

కేయూ పరిధిలోని పీజీ నాన్ ప్రొఫెషనల్ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు జూలై ఐదు నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. వివరాలకు కేయూ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ జ్యోతి తెలిపారు.



## రజకులకు 5 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

### -రజక వృత్తిదారులకు ఆర్థిక సహాయంగా 10 లక్షలు ఇవ్వాలి

రాయపర్తి, జూన్ 3, ప్రభాతవార్త

రజకులకు రాష్ట్ర వ్యాప్తంగా 5 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగుల యాదగిరి రజక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగుల యాదగిరిరజక, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు కోడిపుంజుల చంద్రయ్య రజక, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు రవి రజక, ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి రజక పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగుల యాదగిరి మాట్లాడుతూ రజక కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగలేరని అందుకు ఎస్సీ జాబితాలో లేకపోవడమే కారణమని అన్నారు. కావున తక్షణమే రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ వచ్చాకా రజకుల జీవితాలు మారుతాయని ఊహించిన మా బతుకుల్లో ఎలాంటి మార్పులు లేనందున మాకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికల్లో 5 సీట్లు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లెంగుల యాకయ్య రజక, మచ్చ వెంకన్న రజక, మచ్చ నీలయ్య రజక, మచ్చ ఉప్పలయ్య రజక, మచ్చ రమేష్ రజక, మచ్చ వేణు రజక, నార్లగిరి రాజయ్య రజక తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశాలో జరిగిన రైల్ల ప్రమాదం విషాదకరమైన సంఘటన




### -బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

ప్రభాతవార్త - హన్మకొండ

ఒడిశాలో బాలాసోర్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర రైలు ప్రమాదం విషాదకరమైన సంఘటన అని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ అన్నారు. శనివారం హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్‌లోని బిజెపి హనుమకొండ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో ప్రమాదంలో మరణించిన వారికి నివాళులు అర్పిస్తూ బిజెపి నాయకులు కార్యకర్తలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డాక్టర్ వి.మురళీధర్ గౌడ్, మాజీ మంత్రి డాక్టర్ గుండే విజయ్ రావు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తల్లాపల్లి కుమారస్వామి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ వందగట్ల సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గంట దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లా జైపాల్ రెడ్డి, సోషల్ మీడియా పార్లమెంట్ కన్వీనర్ శ్రీరంగం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆత్మ బంధువు సీఎం కేసీఆర్

రాయపర్తి, జూన్ 3, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల ఆత్మ బంధువు అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవం వేడుకలు శనివారం మండలం కాట్రాపల్లి రైతు వేదిక భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, మహిళాలు భారీ ఎత్తున, ఎడ్ల బండిలు, కోలాటాలతో ర్యాలీగా రైతు వేదిక వద్దకు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ అవతరణ దశాబ్ది దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో రాష్ట్ర సాధన నుంచి నేటి దాకా పదేండ్లకు చేరుకున్న తరణంలో వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టిన పథకాల గురించి రైతులకు వివరించారు. సీఎం కేసీఆర్ రైతులు ఆర్థికంగా పైకి రావాలని పెట్టుబడి సాయం కిందా రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బండారి రాజ్, ఎంపీవో రామ్మోహన్, ఏవో మానస్విని, సర్పంచులు బొనగిరి ఎల్లయ్య, సూదుల దేవేందర్, కుంచారపు హరినాథ్, సంకినేని నవీన్, సజ్జన్, హనుమా నాయక్, రైతు కో ఆర్డినేటర్‌లు, ఎంపీటీసీలు బిజ్జల సంధ్యా సోమన్న, నార్లపురం రాజు, రైతులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రైతు దినోత్సవ వేడుకలు







**నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త**

వైభవంగా రైతు దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రభ బండ్లతో డప్పు సప్పుళ్ల సంబురాల మధ్య గౌరవ ఎమ్మెల్యేకి గురిజాల గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దశాబ్ది ఉత్సవాలకు విశేష స్పందన రైతు సంక్షేమ ప్రభుత్వానికి అభినందనల వెల్లువ. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు. వ్యవసాయమే ప్రధాన పాలనగా ముందుకు సాగుతున్న సర్కార్‌ను నిండు మనస్సుతో దీవిస్తున్న రైతులు. నర్సంపేట గురిజాల రూరల్ మండలం గురిజాల గ్రామలంలోని శనివారం రైతు దినోత్సవం. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీవో శ్రీనివాసరావు, ఏసీపి సంపత్‌రావు, ఉద్యానవనశాఖ జిల్లా అధికారి శ్రీనివాస్, నర్సంపేట ఉద్యనవన శాఖాధికారి జ్యోతి, స్థానిక సర్పంచ్ గొడిశాల మమత సదానందం, సొసైటి చైర్మన్ ఆకుల రమేష్, ఐకేపి ఏపిఎం మహేందర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

**ఖానాపురంలో..**

రైతు సేవలోనే తెలంగాణ ప్రభుత్వ పాలన నడుస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని అశోక్‌నగర్ ధర్మరావుపేట బుదరావుపేట అశోక్‌నగర్, ఖానాపురం రైతు వేదికల్లో రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మొదటగా అన్ని రైతు వేదికల్లో రైతులతో కలిసి అధికారులు ర్యాలీని నిర్వహించారు. అశోక్‌నగర్ గ్రామంలో రైతు దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తున్నాడని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే రైతుల సంక్షేమ పథకాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఏసీపి సంపత్‌రావు, ఏడీఎ అవినాష్‌వర్మ, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్, ఎంఆర్వో సుభాషిణి, ఉద్యానవన శాఖాధికారి శ్రీనివాసరావు, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఆర్ఎస్ మండల కమిటి సభ్యులు కుంచారపు వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, మండల వ్యవసాయాధికారి బోగ శ్రీనివాస్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతు క్లస్టర్ సమితి సభ్యులు ఎఇవోలు నాగరాణి, సంతోష్, సంధ్య, ఎంపిడివో సుమనవాణి, సొసైటి డైరెక్టర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదలను ఆదుకుంటున్నాడని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం శనివారం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు ఎడ్లబండితో, మేకల బండితో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎడ్ల బండిని తోలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పథకాలను ప్రవేశపెట్టి ప్రతి రిఉపేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. రైతుల కోసం రైతుబంధు పథకంను ప్రవేశపెట్టి ఆసరాగా నిలుస్తున్నాడన్నారు. రైతుల కోసం ఐదు లక్షలు ప్రవేశపెట్టాడన్నారు. వికలాంగులకు వృద్ధులకు, వింతంతువులకు బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్ పథకం ప్రవేశపెట్టి ఆసరాగా నిలుస్తున్నారన్నారు. కాగా మండల కేంద్రం గిర్నిబావి మల్లంపల్లి రైతు వేదికల్లో రైతు దినోత్సవం నిర్వహించారు. అనంతరం రైతులకు సబ్సిడీ మోటర్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పాండవుల సురేందర్, తోకల మంజుల నర్సింహారెడ్డి, రమాదేవి విజేందర్‌రెడ్డి, మోడెం విద్యాసాగర్, బొమ్మగాని ఊర్మిళ వెంకటేశ్వర్లు, కాట్ల కోమల భద్రయ్య, ఎంఆర్వో సంపత్‌కుమార్, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిటిసిలు మామునూరి సుమన్, పిండి కుమారస్వామి, బండి జగన్నాథం, ఎన్ఆర్ఐ రాజ్‌కుమార్, మోర్తాల రాజు, ఎన్ఆర్ఐ రాజ్‌కుమార్, ఏవో దయాకర్, సర్పంచ్ పాషం పోషాలు, సొసైటి చైర్మన్ బట్టు పైడయ్య, రాజ్‌కుమార్, రంగారావు, ఏఇవోలు హనుమంతు, మోడెం విశ్వశాంతి, రాజేష్, మధు, నగరబోయిన తిరుపతి, బొమ్మగాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

మండలం కేంద్రంతో పాటు ముచ్చింపుల కన్నారావుపేట రాంపూర్, నారక్కపేట గ్రామాలలోని రైతు వేదికల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఆయా శాఖల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్లస్టర్లకు సంబందించిన గ్రామాల రైతుల ద్వారా రాజకీయాలకు అతీతంగా ఎడ్లబండ్లతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాతలకు రైతు వేదిక ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ముచ్చింపుల రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతును రాజును చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఏ రాష్ట్రంలో లేని విధంగా నీటి వనరులను ఒడిసిపట్టే విధంగా అభివృద్ధి పనులు చేపట్టిన ఏకైక ప్రభుత్వం, బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో విజయ్‌కుమార్, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, రైతులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..**

నెక్కొండ పట్టణ కేంద్రం, రెడ్లవాడ గ్రామాలలోని రైతు వేదికల వద్ద నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రైతు దినోత్సవ వేడుకల అనంతరం ఏర్పాటు చేసిన సహక పంక్తి భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, పిఎసిఎస్ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, సర్పంచ్‌లు గరికపాటి హనుమంతరావు, సొంటిరెడ్డి యమున రంజిత్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ డీఎస్ వెంకన్న, నాగరాజు, ఎంపిటిసి రైతు సమన్వయ సమితి బాద్యులు మండల నాయకులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణి

**చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాల్లో బాదిత కుటుంబాలకు బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు బియ్యం పంపిణి చేశారు. చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్‌నగర్ కాలనీలో పైస సదానందం ఇటీవలే విద్యుత్ షాక్‌తగిలి మృతిచెందారు. ఈ మేరకు బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య సహకారంతో 50 కిలోల బియ్యాన్ని ఆ పార్టీ నాయకులు శనివారం మృతుని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు బర్ల దేవదాసు, సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, నర్మెట్ట యాదగిరి, అశోక్, నవీన్, సాగర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**కోనాపురంలో..**

కాగా మండలంలోని కోనాపురం గ్రామంలో ఉప్పునూతుల వీరాచారి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బియ్యాన్ని మృతుల కుటుంబానికి అందించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లెపు రాజశేఖర్, ఉపసర్పంచ్ నర్సింహ రాములు, మాజీ ఎంపిటిసి రాములు, నారాయణ రెడ్డి, హరికృష్ణ, లింగమూర్తి, మల్లయ్య, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## జిల్లా ఉత్తమ సోషల్ సర్వీస్ అవార్డ్



**నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఏర్రబోయిన రాజశేఖర్‌కు జిల్లా స్థాయి ఉత్తమ సోషల్ సర్వీస్ అవార్డును జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఐఏఎస్, ఎంపి పసునూరి దయాకర్, ఎంఎల్‌సీ బండ ప్రకాష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. హరితహారంలో 3000 వివిధ రకాల మొక్కలు నాటి వాటిని సంరక్షించడం, సింగిల్ యుజ్ ప్లాస్టిక్ నియంత్రణపై గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు, స్కూల్స్ విద్యార్థులకు మరియు మేడారం జాతర, ఐనవోలు జాతరలో పంప్లిమెంట్‌తో పాటు క్లాత్ బ్యాగ్ అందించి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. జాతరల్లో ఉచితంగా మాస్కులు పంపిణీ చేశారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో తీసుకోవాలసిన జాగ్రత్తలను పంప్లిమెంట్ ద్వారా మైక్ ద్వారా ప్రజలకు తెలియజేయడం, కరోనా వైరస్ సోకిన వారికి బలమైన పౌష్టిక ఆహారం అందించడం చేశారు. అపద ఉన్న వారికి రక్తదానం చేయడం, చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం, వృద్ధులకు అన్నదానాలు, కేరళ తుఫాను బాదితులకు నిల్వ ఉండే ఆహారం, మరియు మెడిసిన్ పంపించడం జరిగింది. చలి కాలంలో బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో ఉండే యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వీటి సేవలకు గాను ఉత్తమ సోషల్ సర్వీస్ అవార్డును కలుక్టర్ ప్రావీణ్య అందజేశారు. వీరి సేవాలను గుర్తించి జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ సోదరులు అభినందించారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ శాసన సభ్యులు

**నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్న మాజీ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సకల సంసదలతో సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని ప్రార్థించడం జరిగింది.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బాదిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించారు. గ్రామ శివారు తేజావత్ తండాకు చెందిన తేజావత్ చెన్నానాయక్ శుక్రవారం అకస్మాత్తుగా మృతిచెందారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ తండాకు చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, పెద్ద వీరు, కనకమల్లు, లావుడ్య రామ్‌సింగ్, చందర్, తేజావత్ శివ, కరెడ్ల శివ, ఒంటరి అశోక్, స్వామి, భద్రు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# రైతుల సంక్షేమమే సిఎం కేసిఆర్ లక్ష్యం

**డిసిసిబి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావు**

**గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి**

**మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్**

**ఆర్‌బిఎస్ క్లస్టర్ అధ్యక్షులు వీరగాని సాంబయ్య**



**వెంకటాపూర్, జూన్ 3, ప్రభాతవార్త :**

రైతుల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు లక్ష్యమని డిసిసిబి డైరెక్టర్, స్థానిక పీఏసీఎస్ చైర్మన్ ఎర్రబెల్లి గోపాల్ రావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని లక్ష్మీదేవిపేట రైతు వేదికలో 5 గ్రామాల రైతులతో కలిసి ఏఈఓ సుష్మిత అధ్యక్షతన శనివారం రైతు దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగి తొమ్మిదేళ్లు పూర్తిచేసుకొని పదవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నామని, ఇప్పటికీ రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ చేసిన అభివృద్ధి పథకాలు దేశానికి దిక్సూచి అయ్యాయని అన్నారు. రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు ప్రవేశపెట్టారని, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి తెలంగాణ ను సస్యశ్యామలం చేసిన కేసిఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు.

రైతు బందు సమితి క్లస్టర్ అధ్యక్షులు వీరగాని సాంబయ్య మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. కేసిఆర్ చేసిన అనేక సంక్షేమ పథకాలతో ఈ రోజు అన్ని వర్గాల ప్రజలు లబ్ధిపొందుతున్నారని ఆయన తెలిపారు. రైతుకు 24 గంటల కరంటు సరఫరా చేసి రైతుల కష్టాలను తీర్చిన ఘనత ఒక్క కేసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ తండ నగేశ్, సర్పంచులు చేడ సారంగం, అజ్మీర పద్మ, ఎంపీటీసీలు మధూకర్, బానోతు భాస్కర్, పత్రి లక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్లు, డీసీసీబి బ్యాంకు మేనేజర్ కాసుల జయ ప్రకాశ్, ఎంపీఓ మమత, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, గట్టు శ్రీనివాస్, రాజ్ కుమార్, అంతటి రాము, కాసాని శ్రీహరి, కొండ తిరుపతి, కారుపోతుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నపూర్ణ

**జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**



**ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నపూర్ణ అని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. రైతు దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని రైతు వేదిక లో శనివారం జరిగిన రైతు దినోత్సవం ఘనంగా నిర వ్రహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రైతు బీమా, రైతు బంధు పథకం పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. ఆయిల్ ఫాం సాగుకోసం సబ్సిడీ ఇస్తున్నామని ఆయన గుర్తు చేశారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులతో ఎక్కువ పంటలు పండించి రైతులు అధిక దిగుబడి వచ్చేలా పంటలు పండించాలని అన్నారు. ఎంపీపీ గంగ్రకోట శ్రీదేవి సుధీర్ మాట్లాడుతూ రైతుల పాలిట కేసిఆర్ ఎంతో ప్రేమ చూపుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, రైతుల కష్టాలను తీర్చుతుందని ఆమె పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు రైతు సంక్షేమ గీతాలతో అలరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కూతాటి రమాదేవి, తహసీల్దార్ ఎం. సత్యనారాయణ స్వామి, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కేశెట్టి కుటుంబ రావు, బిఆర్ఎస్ నాయకులు గంగ్రకోట సుధీర్ యాదవ్, ఏఓ సంతోష్, హార్టికల్చర్ అధికారి కళ్యాణి, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో బడిబాట కార్యక్రమం

**ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి**

**గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్**



**వెంకటాపూర్, జూన్ 3, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో శనివారం బడిబాట కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై రూపొందించిన కరపత్రాలు గ్రామస్థులకు పంపిణీ చేస్తూ బ్యానర్ ప్రదర్శిస్తూ ఇంటింటికి తిరిగి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేడబోయిన అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పించిందని, ప్రతి ఒక్కరు చేర్పించాలని తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తారని ఆయన పేర్కొన్నారు. మన ఊరు మన బడి కార్య క్రమంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారని, డిజిటల్ తరగతుల బోధన చేపడతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమార స్వామి, జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్, కడవాడ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సలేంద్రం, జయప్రద, ఎస్ఎంసీ చైర్మన్ చీకుర్తి రమేష్, ఉపాధ్యాయులు ఫిరోజ్, కిరణ్, సాంబయ్య, శ్రీనివాస్, మహేశ్, అంబేద్కర్, వేణుగోపాల్, ప్రవీణ, రాజయ్య, లావణ్య, జమున, రికార్డు అసిస్టెంట్ సత్యం, అశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**ఎంపీపీ గంగ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

**ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని**



**ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :**

ములుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాల బడిబాట కార్యక్రమం నిర్వహించగా ములుగు ఎంపీపీ గంగ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణినిలు ముఖ్య అతిథిగా హాజరై బడిబాట కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకెళ్లి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుపేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించేందుకు మన ఊరు మన బడి ప్రోగ్రాంలో పాఠశాలల్లో మౌళిక వసతులకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఓఎంబి ప్రోగ్రాంలో మొదటి దశలో 125 పాఠశాలల్లో పనులు చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. డీఈఓ పాణిని మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని, ఇంటింటి సర్వే చేసి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి, వీఈఆర్ రిజిష్టర్‌ను అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, అర్హత కలిగి ఉపాధ్యాయులు బోధన చేస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం, సన్న బియ్యంతో పోషకాలతో కూడిన ఉచిత మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం, డిసిఇబి కార్యదర్శి విజయమ్మ, సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్శం రాజు, సాంబయ్య, ఎంఈఓ సామల శ్రీనివాసులు, బాలికల ఉన్నత పాఠశాల హెచ్.ఎం సుజన, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువజన విభాగం ఆధ్వర్యంలో మంత్రి హరీష రావు జన్మదిన వేడుకలు

**ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :**



బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్ ఆధ్వర్యంలో ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ములుగు జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు ఉద్యమ సమయంలో నాటి నుండి నేటి వరకు కేసిఆర్ వెన్నంటి ఉంటూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అటు పార్టీలో ఇటు ప్రభుత్వంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాడని ఆయన తెలిపారు. తెలంగాణ లో నీటిపారుదల శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి కేసిఆర్ కలల నీటి పారుదల ప్రాజెక్టు కాళేశ్వరం ను పూర్తి చేయడంలో ఆయన కృషి అమోఘమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీలో అందరి మన్ననలు పొందుతూ హరీష్ రావు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, బిఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, జిల్లా మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షులు కాజా పాషా, ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునిల్, ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, మల్లంపల్లి ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, మైనార్టీ నాయకులు రాజా హుస్సేన్, సీనియర్ నాయకులు వేల్పూరి సత్యనారాయణ, ముడతనపల్లి మోహన్, ఎండీ.అజర్, చంద్రబాబు, గజ్జి నగేష్, ఖాసిం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం క్లస్టర్ స్థాయి రైతు దినోత్సవ వేడుకలు శంక రాజుపల్లి, ఏటూరునాగారం రైతు వేదికల్లో జరిగింది. ఈ సందర్భంగా ఏటూరునాగారం రైతు వేదికకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐటిడిఏ పీఓ అంకిత్ ఐఏఎస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలైన రైతు బంధు, రైతు భీమా వంటి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆధికారి ప్రసూన రాణి, ఏడిఏ శ్రీధర్, ఏపీఓ వసంతరావు, జిల్లా కోఆప్షన్ వలియాబి, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, దొడ్డ కృష్ణ, ఎంపీటీసీ శ్రీలత, ఏవో వేణుగోపాల్, ఏఈఓ రాజు, వివిధ గ్రామాలకు చెందిన రైతుబంధు సమితి అధ్యక్షులు, మెంబర్స్, రైతులు పాల్గొన్నారు. శంకరాజు పల్లి రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ శకుంతల అధ్యక్షత వహించగా రోయ్యూర్ సర్పంచ్ జె.సమత, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ కుమార్, డిటి రాహుల్ చంద్రవర్మే, ఆత్మ బిటిఎం రామదాసు చౌహాన్, ఏఈఓ ఈశ్వర్, రైతుబంధు సమితి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# రైతుదినోత్సవంలో రైతుల లొల్లి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలతో మోసపోతున్నాం

## ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీసిన రైతులు

## అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతాం: ఎంపి కవిత

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త**

రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను సకాలంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి విక్రయాలు జరుపకపోవడం వలన ఇబ్బందులు తప్పడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే శనివారం మండలంలోని జంగిలిగొండ రైతువేదికలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ వంజాల యాకసాయిలు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత పాల్గొని మాట్లాడుతూ.. రైతు పండించిన ధాన్యాన్ని విక్రయాల సమయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రభుత్వం నిర్ణయించిన విధంగానే కొనుగోలు కేంద్రాల్లో విక్రయాలు జరుపాలని అన్నారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు సభా వేదిక వద్దకు వచ్చి కొనుగోలు చేసే సమయంలో బస్తాకు 3నుండి 5కిలోల చొప్పున ధాన్యాన్ని తీస్తున్నారని, అలాగే లారీల కొరత, మిల్లర్ల యాజమాన్యం ఇబ్బందులు పెడుతున్నారని ఇలాంటి సమయాల్లో ఏం చేయాలని నిలదీశారు. దీంతో ఎంపి కవిత స్పందిస్తూ ఈ సమస్యకు ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతామని హామి ఇచ్చారు. అనంతరం ఉత్తమ రైతులను రైతుదినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, బాలకిషన్, బాలాజీ, పర్కాల వెంకన్న, ఇనుగుర్తి శ్యాం, రెడ్య, ఎంపిటిసిలు తోట యాకాంబ్రం, కొండపల్లి రాంచంద్రమ్మ, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

-మల్యాలలో... మండలంలోని మల్యాల గ్రామంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతువేదికలో సర్పంచ్ ఆవుల కుమారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యులు మహ్మద్‌పాషా పాల్గొని మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# రైతును రాజుగా చూడాలన్నదే కేసిఆర్ లక్ష్యం : ఎమ్మెల్సీ, ఎంపి

## విజయవంతంగా రైతు దినోత్సవం

**నెల్లికుదురు, జూన్ 3,ప్రభాతవార్త**

తెలంగాణలోని రైతులను రాజుగా చేయాలనే ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్ వివిధ వ్యవసాయంలో వివిధ పథకాలు అమలు చేస్తూ ముందుకుపోతున్నారని, రైతులకు ప్రభుత్వం చేస్తున్న పథకాలను ఒకసారి గుర్తుచేసుకోవడానికే ఈ రైతు దినోత్సవాలను జరుపుకుంటున్నామని స్థానిక ఎమ్మెల్సీ తక్కెళ్ళపెల్లి రవీందర్ రావు,ఎంపి మాలోతు కవిత అన్నారు. తెలంగాణ ఏర్పాటు చేసుకుని 10సంవత్సరాలైనందున ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా శనివారం నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమంలో మునిగలవీడులో ఎడ్లబండ్ల ప్రదర్శన, బతుకమ్మ, నృత్యాలు, నెల్లికుదురులో ఎడ్లబండ్ల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి వేర్వేరు సమయాల్లో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ, ఎంపిలు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్ర సాధించుకోక ముందు 2014సంవత్సరానికి ముందు రైతులు ఆర్థిక పరిస్థితి ఏలా ఉంది,నేడు రైతుల ఆర్థిక పరిస్థితి ఏలా ఉందో మీరే తెల్సుకోవాలన్నారు. మహనీయుడు కేసిఆర్ రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు,మిషన్ బగీరథతో చెరువుల పునరుద్దరణ చేయడంతో పుష్కలంగ నీరు ఉండి నేడు తెలంగాణలో పండించిన పంటలకు భారతదేశానికే అగ్రగామిగా నిలుస్తున్నాయన్నారు.అదే విదంగా మండలంలోని ఆలేరు గ్రామ రైతు వేదికలో జడ్పిటిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించగా, నెల్లికుదురులో ఎమ్మెల్సీ రవీందర్‌రావు, చిన్ననాగారం, ఎర్రబెల్లిగూడెం, ముప్పారంలలోని రైతు వేదికల్లో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొని రైతు దినోత్సవ ప్రాముఖ్యను వివరించారు.అయా కార్యక్రమాల్లో జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు, తహశీల్దార్ యోగీశ్వర్‌రావు,మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి,ఎంపిడిఓ పార్థ సారథి, డిటి తరంగిణి,ఎంపిఓ పార్థసారధి జిల్లా,మండల రైతు బంధు కోఆర్డినేటర్‌లు బాలాజీ నాయక్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్లు కాసం లక్ష్మారెడ్డి, పొనుగోటి దేవేందర్‌రావు, గుండా వెంకన్నలతోపాటు అయా క్లస్టర్ల పరిధిలోని సర్పంచ్‌లు నల్లాని నవీన్‌రావు, చీకటి ప్రవీణ్, జయపాల్‌రెడ్డి, బొమ్మెర అశోక్,బీరవెల్లి యాదగిరిరెడ్డి, కాలేరు శ్రీవేణిలతోపాటు వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పరుపాటి వెంకట్‌రెడ్డి, యాసం రమేష్ రైతులు,తెలంగాణ గౌడసంఘం జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న, వివిద గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఏఈఓలు తదితరులు పాల్గొని రైతు దినోత్సవంను విజయవంతం చేశారు.





# నర్సాపూర్‌లో ఘనంగా రైతు దినోత్సవం

## రైతులు అభివృద్ధి సాధించాలి

## ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్

**వెంకటాపూర్, జూన్ 3, ప్రభాతవార్త :**

రైతులు వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు సూచనలు పాటిస్తూ వ్యవసాయంలో అభివృద్ధి చెందాలని ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో మండల వ్యవసాయాధికారి కళ్యాణి అధ్యక్షతన శనివారం రైతు దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ గై రుద్రమ అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, తహసీల్దార్ మంజుల, స్పెషలాఫీసర్ శ్రీవతి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. జడ్పీటీసీ గై రుద్రమ దేవి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. మండల వ్యవసాయాధికారి కళ్యాణి మాట్లాడుతూ పంట కాలం ఒక నెల ముందుకు జరుపడం జరిగిందని, దీనితో అకాల వర్షాలు బారిన పడే అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ అబ్బు గోపాల్ రెడ్డి, సర్పంచ్ పాముకుంట్ల భద్రయ్య రైతులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు పోలీసుల ర్యాలీ

## ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి

**జనగామ, జూన్ 3 ప్రభాతవార్త :**



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ ఆఫీసర్లు వారికి కేటాయించిన వాహనాలలో ఈనెల 4న ర్యాలీ నిర్వహించనున్నట్లు జనగామ ఏసీపీ కె.దేవేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు (ఆదివారం) సాయంత్రం 3గంటల ప్రాంతంలో జనగామ జిల్లాకు సంబంధించిన అందరు పోలీస్ ఆఫీసర్లు వారికి కేటాయించి వాహనాలతోపాటు బ్లూకోర్ట్స్ పెట్రోకార్ ఇంటర్ సెప్టర్ వెహికిల్స్ ర్యాలీని జనగామ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి మొదలై బతుకమ్మ కుంట మీదుగా ఏసీపీ కార్యాలయం ముందు నుంచి రైల్వే ట్రాక్ వెంబడి రైల్వేస్టేషన్ నుంచి నెహ్రూపార్కు నుంచి శామీర్‌పేట గడ్డ దగ్గర యూటర్న్ తీసుకుని జనగామ చౌరస్తా నుంచి ఎన్ఎంఆర్ గార్డెన్ వరకు వచ్చిన అనంతరం ఎన్ఎంఆర్ గార్డెన్‌లో ముగుస్తుందని తెలిపారు. అనంతరం గార్డెన్‌లో బహిరంగ సభ ఉంటుందని, ఈ సభకు ముఖ్య అతిథులుగా పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు అందరు డీసీపీ జనగా ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అందరు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, జిల్లా మండలస్థాయి అధికారులు అందరు పాల్గొనాలని ఏసీపీ కోరారు.

# రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 3 ప్రభాతవార్త :**

పార్లమెంట్ మాజీ స్పీకర్ మీరా కుమారిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర శనివారం గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మాజీ టీపీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్, పద్మావతిరెడ్డి స్వగృహంలో పార్లమెంట్ మాజీ స్పీకర్ మీరా కుమారికి విందు ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రత్యేకంగా ఇందిరను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు సింగపురం ఇందిర హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో విందుకు హాజరయ్యారు. ఈవిందులో తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ థాక్రే, ఏఐసీసీ కార్యదర్శి ఇన్‌చార్జి రోహిత్ చౌదరి, ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ దామోదరం రాజనర్సింహ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ తదితరులు హాజరై భవిష్యత్ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ చేపట్టబోయే కార్యాచరణ గురించి చర్చించినట్లు సింగపురం ఇందిర తెలిపారు.



# ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో ఘనంగా రైతు దినోత్సవం

## తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమానికి పెద్దపీట

## రైతు దినోత్సవంలో అన్నదాతలకు ఘన సన్మానం

## దేశంలోని రైతన్నలకు అండగా దేశ్‌కి నేత కేసీఆర్

## మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి తోమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవ సంవత్సరంలో అడుగు పెడుతున్న తరుణంలో దశాబ్ధి ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.ఇందులో భాగంగా శనివారం రోజున రైతు దినోత్సవం సందర్భంగా ఎనుమాముల మార్కెట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో నిత్యం కరెంట్ కోతలతో మోటర్లు కాలిపోయేవని,5 గంటల కరెంట్ కూడా సక్రమంగా ఇవ్వలేని పరిస్థితిని ఆయన గుర్తు చేశారు.గతంలో బోర్లు కూడా పడని నేలలో కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాల పెరిగాయన్నారు.దేశంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఒకప్పుడు రెండు లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే..తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక జిల్లాలో 3 లక్షల 50వేల మెట్రిక్ టన్ల దిగుబడి పెరిగిందని 57,801 కోట్ల రూపాయల రైతుబంధు,ఇప్పటివరకు రైతులకు ఇచ్చామని అంతేకాకుండా 4,339 కోట్ల రూపాయల రైతు భీమా ఇచ్చామన్నారు.ప్రతీ 5 వేల ఎకరాలకి ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసి ఏఈవోలను నియమించమన్నారు.రైతులు గౌరవంగా సమావేశాలు నిర్వహించుకునే విధంగా 13 కోట్లతో జిల్లాలో 59 రైతు వేదికలను నిర్మించామని తెలంగాణ రాకముందు ఎలా ఉంది,తెలంగాణ వచ్చిన తర్వాత పరిస్థితి ఎలా ఉందో రైతులు గుర్తు చేసుకోవాలన్నారు.పంటలు జూన్ 15 లోపు అలాగే నవంబర్ 10 లోపు నాట్లు వేసుకుంటే అకాల వర్షం వల్ల పంట నష్టం అవ్వదని ఆయన పేర్కొన్నారు.శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ నీళ్లు,నిధులు,నియామకాలు సాధించే క్రమంలో రాష్ట్రం ముందుందన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారన్నారు.మన రాష్ట్రంలో పండిన పత్తిని బయటి దేశాలకు కూడా పంపించడం జరుగుతుందని,మునుముందు పత్తి రిసోర్స్ సెంటర్, స్పైసీ రిసోర్స్ సెంటర్, వెజిటేబుల్ ఫ్రూట్ మార్కెట్, అలాగే ఎయిర్ కండిషన్ ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో దశాబ్ధి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఈ ఉత్సవాలలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రమాదవశాత్తు రైతు మరణించినట్లయితే రైతు భీమా ద్వారా 5 లక్షలు ఇచ్చి ప్రభుత్వం రైతు కుటుంబానికి అండగా నిలుస్తోందన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఏ.వి రంగనాథ్ మాట్లాడుతూ రైతలకు ఎవరైన నష్టం కలిగించినట్లయితే రైతుల పక్షంలో న్యాయం చేసేందుకు పోలీస్ యంత్రాంగం పక్షాన న్యాయం చేసేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ రంగం దేశంలోనే ఒక మోడల్‌గా,స్ఫూర్తి దాయకంగా అభివృద్ధి జరిగిందన్నారు.2014 కంటే ముందు జిల్లాలో 1 లక్ష 72,800 ఎకరాలసాగు విస్తీర్ణం ఉండగా,ఇప్పుడు 3 లక్షల ఎకరాలకు పెరిగిందని గతంలో కంటే ఇప్పుడు ఇంకా వ్యవసాయం రంగం పుంజుకుందన్నారు.78,560 ఎకరాలకు అప్పుడు సాగు నీరు అందితే ఇప్పుడు 2,11,650 ఎకరాలకు దేవాదుల, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల సాగు నీరు అందుతుందన్నారు.వరిధాన్యం గతంలో 83,294 మెట్రిక్ టన్నులు మాత్రమే ఉండేదని,ప్రస్తుతం 3 లక్షల 34,400 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను ప్రభుత్వం కొంటుందన్నారు.రైతు బంధు ప్రారంభం అయినప్పటి నుండి మన వరంగల్ జిల్లాలో 1300 కోట్లు రైతు బంధు, 100 కోట్ల రైతు భీమా అందజేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ఏనుమాముల మార్కెట్‌ను చూసినట్లు అయితే 2014 నుండి ఇప్పటి వరకు 60 కోట్లతో వివిధ రకాల సౌకర్యాలను మెరుగు పరిచేందుకు ఏర్పాటు చేశామన్నారు.వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ 2014 నుండి ఇప్పటివరకు మన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి చూస్తూ యావత్ భారతదేశం విస్తు పోతోందన్నారు.ఎనుమాముల మార్కెట్ యార్డులో 5 వేల మంది కార్మికుల కోసం అనేక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఒక బస్తీ దావకాలను ఏర్పాటు చేస్తామని అలాగే 10 కిలోమీటర్ల మేర రోడ్లను సీఎం నిధులతో కోడ్ల నిర్మాణం చేస్తున్నామని అన్నారు.అనంతరం మంత్రి చేతుల మీదుగా అన్నదాతలను శాలువాతో ఘనంగా సత్కరించి వారికి భోజనం ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఏనుమాముల మర్కెట్ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి కుమారస్వామి, అదనపు కలెక్టర్‌లు ఎనుమాముల మార్కెట్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# పెట్రోల్‌కు బదులు నీళ్ళు

## చూడకపోతే అంతే సంగతులు...ఆగ్రహంతో వాహనదారులు



**నడికూడ,ప్రభాతవార్త:** పెట్రోల్ బంక్‌లో పెట్రోల్‌కు బదులు నీళ్ళు రావడంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరకాల-హుజురాబాద్ మార్గంలో నర్సక్కపల్లి నుండి పరకాలకు వెళ్ళే దారిలో ఇటీవలే కొత్తగా ఏర్పడిన శ్రీ భక్తాంజనేయ పెట్రోల్ బంక్‌లో పెట్రోల్‌తో పాటు నీళ్ళు రావడం గమనించిన వాహనదారులు బంకు నిర్వాహకులను నిలదీశారు.కొంత మంది పెట్రోల్ పోసుకున్న వాహనదారులు వారి వాహనాలు పాడయినట్లుగా చెబుతున్నారు.ఒక లీటర్ బాటిల్‌లో పెట్రోల్ పోయించగా సగానికి పైగా నీళ్ళే కనపడుతున్నాయి. చూసుకోకపోతే వాహనాలు పాడయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబందిత అధికారుల తనిఖీలు లేకపోవడంతో బంకు నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు.వీరి నిర్లక్ష్యంతో లక్షలు పెట్టి కోనుగోలు చేసిన వాహనాలు పాడయ్యే ప్రమాదం ఉందని వాపోతున్నారు.సంబందిత అధికారులు పెట్రోల్ బంక్‌లో తనిఖీలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

# రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు

**నడికూడ,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా హన్మకొండ జిల్లా నడికూడ మండలంలోని నడికూడ, రాయపర్తి, వరికోల్, కంఠాత్మకూర్ గ్రామాలలోని రైతు వేదికలలో దశాబ్ధి ఉత్సవాలు నిర్వహించారు. నడికూడ మండల కేంద్రంలో పరకాల ఏసిపి శివరామయ్య, సీఐ కిషన్,పరకాల ఆర్డీవో రాము,స్పెషల్ అఫీసర్ వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జ నడికూడ ఎమ్మార్వో మహేందర్ మండల ప్రజాప్రతినిదులు, నాయకులు నడికూడ హైస్కూల్ నుండి రైతు వేదిక వరకు రైతులతో ర్యాలీతో వచ్చి రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉదయం నుండి మద్యాహ్నం వరకు రైతులతో జరిగిన ఈ సమావేశాలలో తెలంగాణ ఫ్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను తెలియజేశారు,ఇందులో భాగంగా రైతులకు లాభసాటిగా ఎలాంటి పంటలు వేయాలనే,సాగు విదానాలు,అదితర అంశాలపై కూడా తెలిపారు.అనంతరం రైతులకు రైతు వేదికలలో బోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా తూర్పులో ఘనంగా రైతు దినోత్సవం

## ఎడ్లబండ్లతో భారీ ర్యాలీ నిర్వహించిన ప్రజాప్రతినిధులు

## రైతును రాజును చేయాలన్నదే కేసీఆర్ సంకల్పం

## అన్నం పెట్టే రైతన్నలకు పాదాభివందనం

## ఎమ్మెల్సీ బండా ప్రకాష్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రభాతవార్త-పోచమ్మమైదాన్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా శనివారం తెలంగాణ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, వరంగల్ తూర్పు అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కలెక్టర్ ప్రావీణ్య, ఆర్డీవో మహేందర్, ఏసీపీ బోనాల కిషన్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, పిఏసిఎస్ చైర్మన్లు, స్థానిక కార్పొరేటర్లతో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, రైతులు, ముఖ్య నాయకులు హాజరై ఖిలా వరంగల్ హనుమాన్ దేవాలయం నుండి రైతు వేదిక వరకు ఎడ్లబండ్లతో భ్యారీ ర్యాలీగా వెళ్లి రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ రైతును రాజు చేయాలనే గొప్ప ఆలోచనతోనే కేసీఆర్ ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాలను ఆదుకుంటున్నారు.దేశంలోనే రైతులను గొప్పగా ఆదుకున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు,24 గంటల కరెంట్‌తో 4లక్షల నుండి నేడు 30 లక్షల సామర్థ్యానికి వచ్చామని,కాళేశ్వరంలో 110 మీటర్ల లోతుల నుండి నీటిని పైకి తెచ్చి కొండపోచమ్మకు నీళ్లను తెచ్చిన అపర భగీరదుడు కేసీఆర్ అని ఏండ్ల తరబడి చేసిన ఆలోచనలే నేటి కాళేశ్వరం ప్రాజెక్టు 3 ఏండ్లలో కట్టి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని వరంగల్ కాకతీయ కాలువ ద్వారా మంచి నీళ్లు రావాలని 1975లో డిమాండ్ ఉండేదని,నేడు నీళ్లకు గోస లేకుండా మిషన్‌భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీళ్లు వస్తున్నాయని ప్రపంచ చరిత్రలో గొప్ప అతిపెద్ద ప్రాజెక్టులు ఉన్నాయి వాటితో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిలిచింది,అంతేకాకుండా ఐకేపీ సెంటర్లు పెట్టి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని రైతు బంధు,రైతు భీమా ఇచ్చి రైతులను ఆదుకుంటుంది కేసీఆర్ ఒక్కడేనని రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించినవారు చట్టాలు ఎట్లా చేయాలి ఎట్లా చేస్తారు అనేది తెల్వని వారు నేటి భారతదేశ ప్రదాని బిజెపి వాళ్ళు,ఇతరులు కూడా తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలు జరుపుతున్నారు.అంటే అది కేసీఆర్ ఘనతేనని అభిప్రాయం వ్యక్తం చేశారు.మహారాష్ట్రలో ప్రభుత్వం డబల్ ఇంజన్ కాదు ఆయిల్ ఇంజన్‌తో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు,రాష్ట్రంలో నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే పీడి యాక్ట్ పెట్టమని ఆదేశించిన ఘనుడు కేసీఆర్ అని తెలంగాణలో పండిన పంట,విత్తనాలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి.కాంంరగెస్ పాలకులు నీళ్లు వస్తా లేవు అని మాట్లాడుతున్నారని మరి నిళ్లు రాకుండా ఏడాదికి 3 పంటలు ఎట్లా పండుతున్నాయని ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకులు తూర్పులో వాళ్లు వాళ్ళకు వాళ్లే తన్నుకొని ఊరేస్తా అని మాట్లాడుతున్నారని మీకు మీరే ఊరేసుకోండి మాకెందుకు మీ పంచాయతీ మాకు తెలంగాణ బిడ్డలు గొప్పగా బతకడం కావాలి వాళ్ళ కోసమే కేసీఆర్ నాయకత్వనా పని చేస్తున్నామని మన బిడ్డల భవిష్యత్తు భావితరాల కోసం కేసీఆర్ లాంటి మహానాయకుడి వెంట మనమందరం నడవాలని పిలుపునిచ్చారు.





# తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజు

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



**జనగామ టౌన్, జూన్ 3 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో రైతే రాజు అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 21రోజుల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా శనివారం రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. రూరల్ డెవలప్‌మెంట్, ఉద్యానవనశాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, డీసీపీ సీతారాంలతో కలిసి జనగామ మండలం వడ్లకొండ, కొడ్వటూరు గ్రామాలలో రైతువేదికలలో జరిగిన రైతు దినోత్సవంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుసంక్షేమంకోసం రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు, గిట్టుబాటుధర, వ్యవసాయ రంగ యంత్రాలపై సబ్సిడీ రుణాలు, తదితరపథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. రూరల్ డెవలప్‌మెంట్, ఉద్యానవనశాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ రైతు వేదికల ద్వారా వివిధ రకాల సమస్యలు పరిష్కరించుకోవడం కోసం రైతు వేదికలను కేంద్రంగా ఉంచుకొని సలహాలు, సూచనలు తీసుకోవాల్సిందిగా కోరారు. కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ ప్రతీ గ్రామంల్లో ఉన్న రైతు వేదికల ద్వారా ఈ కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం నుంచి రైతులకు అందే సౌకర్యాల గురించి వివరించడం జరుగుతుందని, రైతులు ఎలాంటి సమస్యలు ఉన్నా వ్యవసాయ శాఖ అధికారులకు తెలుపాలన్నారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, ఎంపీపీ కళింగరాజు, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం



**పాలకుర్తి, జూన్ 3 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎర్రబెల్లి చారిటబుల్‌ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని పాలకుర్తి, ముత్తారం, వావిలాల, గూడూరు, ఈరవెన్ను, విస్నూరు, చెన్నూరు గ్రామాలలో రైతువేదికలలో రైతుల సమావేశం నిర్వహించి రైతులకు వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివరించారు. అనంతరం పాలకుర్తి రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎంకేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబీమా రైతుబంధు రైతులకు రుణమాఫీ చేసి రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రైతులకోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్‌వి.యాకాంతరావు, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మదారన, జిల్లా రైతుబంధుసమితి సభ్యుడు జరుపుల బాలునాయక్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నవీన్, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ కత్తుల యాకయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఇమ్మడి ప్రకాష్, జరుపుల మోజీ నాగభూషణం, ముస్కు నిర్మల చంద్రబాబు, బుర్క కుమారస్వామి, పార్వతి, రాజేశ్వరరావు, యాకయ్య, గంటపద్మ, మేడిద రజిత, భాస్కర్‌రెడ్డి, హేమలత,, పుల్లయ్య, శాంతి, బాలునాయక్, మల్లారెడ్డి, సరిత, రాజేశ్వరి, ఎంపీటీసీలు మాటూరి యాకయ్య, బానోతు ఛత్రునాయక్, పుస్కూరి కలింగరావు, పుష్పలీల వీరలక్ష్మీ, లలితశారద, తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఏఓ వరలక్ష్మీ ఏఈవోలు ఆయా గ్రామాల రైతు కోఆర్డినేటర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రఘునాథపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జనగామ జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం మణికంఠ, ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వెనుకాల గల రైతువేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ మణికంఠ, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కొరకు సంవత్సరానికి రెండుసార్లు రైతుబంధు పథకం కింద పెట్టుబడిసాయం అందిస్తూ రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తున్నారని వారన్నారు. రైతుసంక్షేమమే



ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని వారు తెలిపారు. అనంతరం రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మిగతా గ్రామాల్లో క్లస్టర్ల వారీగా కంచనపల్లి, నిడిగొండ, కోడూరు మాదారం, ఖిలాషాపురం, కోమల్ల రైతువేదికల వద్ద రైతులతో కలిసి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీవో కిరణ్‌కుమార్, ఎంపీడీవో హాషీం, తహసీల్దార్ అన్వర్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, మార్కెట్ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, డైరెక్టర్ శివరాత్రి రాజు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**- ప్రొటోకాల్ పాటించని మండల వ్యవసాయాధికారి..:**

రాష్ట్ర దశాబ్దిఉత్సవాల్లో భాగంగా శనివారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వెనుకగల రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల వ్యవసాయాధికారి పిలిచి మరీ ప్రోటోకాల్ పద్ధతి పాటించకుండా స్థానిక సర్పంచ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి నిండుసభలో ఓ మహిళ ప్రతినిధి అని కూడా చూడకుండా తనకు మాట్లాడే అవకాశం లేకుండా అవమానపర్చడం జరిగిందని రఘునాథపల్లి ఎంపీటీసీ పేర్నె ఉషారవి ఆవేదన వ్యక్తంచేశారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి ప్రోటోకాల్ పాటించేలా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

# రైతులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

**- జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి**



**లింగాలఘణపురం, జూన్ 3 (ప్రభాతవార్త) :** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవరోజు శనివారం రైతు దినోత్సవం కార్యక్రమాన్ని మండలంలోని వనపర్తి, బండ్లగూడెం క్లస్టర్ రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి లింగాలఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి డీసీపీ సీతారాం, ఏసీపీ రఘుచందర్, ఎస్ఐ ప్రవీణ్‌తో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతు బాంధవ్యుడు సీఎం కేసీఆర్ అని, ఒకనాడు పంటలకు సాగునీరు లేక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నేడు ప్రతీ ఎకరాకు రెండుపంటలకు నీరందించిన ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు. అదేవిధంగా ఒకప్పుడు వ్యవసాయానికి ఏడుగంటల కరెంటు ఉండేదని కానీ నేడు కేసీఆర్ నాయకత్వంలో ఉచితంగా 24గంటల కరెంటు వస్తుందన్నారు. రైతుకు పెట్టుబడి సాయంగా రెండు పంటలకు ఎకరాకు రూ.10వేలు రైతుబంధు ద్వారా అందచేశారన్నారు. రైతులు అందరు సంఘటితం కావాలనే ఉద్దేశంతో పంటలపై ఒక అవగాహనతో పంటలు సాగు చేయాలని అన్నప్పుడు క్లస్టర్‌ల వారిగా ఒక వేదిక ఉండాలని రాష్ట్ర వ్యాప్తంగా 2601రైతు వేదికలు నిర్మించుకున్నామన్నారు. మన మండలంలో 26వేల ఎకరాలకు మూడుకెనాల్స్ ద్వారా చెరువులకు నీరు అందించుకుంటున్నామని తెలిపారు. ఉచిత కరెంటు, ధాన్యం సేకరణ ఇలా ప్రతీ విషయంలో ప్రభుత్వం అండగా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖ అధికారులు, పెద్దఎత్తున రైతులు హాజరయ్యారు.

జనగామ వార్త

# జనగామ జిల్లా నూతన అదనపు కలెక్టర్‌గా రోహిత్‌సింగ్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లా నూతన అదనపు కలెక్టర్(రెవెన్యూ) బి.రోహిత్‌సింగ్ శనివారం నాడు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యను మర్యాదపూర్వ కంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. రోహిత్‌సింగ్ స్వస్థలం హైదరాబాద్ అని. శివచరణ్-జయశ్రీ దంపతులకు జన్మించిన రోహిత్‌సింగ్‌కు భార్య అపూర్వ, కుమార్తె అనిక ఉన్నారు. రోహిత్‌సింగ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్‌లో పూర్తిచేశారని, గ్రూప్ వన్ సర్వీస్‌లో మూడవ ర్యాంకు సాధించిన రోహిత్‌సింగ్ ఇంతకు ముందు మిర్యాలగూడ ఆర్డీవోగా పనిచేసి, నల్గొండ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ విభాగం)గా బదిలీపై వెళ్లారు. నల్లగొండలో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై జనగామ రెవెన్యూ విభాగంలో అదనపు కలెక్టర్‌గా వచ్చారు. కాగా, గతంలో ఇండియన్ ఆర్మీకి కూడా ఎంపికయ్యారని, భార్య అపూర్వ గూగుల్లో ఉద్యోగం చేస్తుందన్నారు.

# మంత్రి హరీష్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ పోచంపల్లి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం మంత్రి హరీష్‌రావు జన్మదినం సందర్భంగా ఆయన మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసి మొక్కను అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు.

# ఘనంగా మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 3 (ప్రభాతవార్త) :** ఆర్థికశాఖ మంత్రి టి.హరీష్ రావు జన్మదినం సందర్భంగా బేడ బుడిగజంగం రాష్ట్ర జేఏసీ చైర్మన్ చింతల యాదగిరి ఆదేశాల మేరకు డివిజన్ కేంద్రానికి చెందిన ఆల్ ఇండియా బేడ బుడిగె జంగం మహిళ అధికారప్రతినిధి పాసర్లపూడి లక్ష్మీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష్మీ మాట్లాడుతూ బేడ బుడిగె జంగాలు రాజకీయంగా ఎదగాలంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో స్థానం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మోటం నాగార్జున, సిరిపాటి శేఖర్, కడమంచి సుధాకర్, మోటం బాలకృష్ణ, పాసర్లపూడి నాగరాజు, వెంకటేష్, మోటం చెన్నమల్లు, హరి, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి వారకళ్యాణం



**చిల్పూర్, జూన్ 3 (ప్రభాతవార్త) :** చిల్పూర్ మండలంలో శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణోత్సవాన్ని అర్చకులు శనివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించగా భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ధర్మసాగర్ వాస్తవ్యులైన అన్నదాతలు తిరునగరి హరినాథ్-లక్ష్మీ, మనోహరస్వామి-శ్రీదేవి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# వ్యవసాయరంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

**- ఎమ్మెల్యే రాజయ్య**

**జఫర్‌గడ్, జూన్ 3 ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలుస్తు దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతుభీమీ, 24గంటల ఉచిత విద్యుత్, సకాలంలోనాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించడంతోపాటు పండించిన ధాన్యాన్ని రైతుల కళ్ళాల వద్దే మద్దతు ధరతో కొనుగోలు చేస్తూ రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు వ్యవసాయం దండగ అన్న నానుడిని నేడు పండుగ చేసిన రైతు బాంధవ్యుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెటన చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కడారి శంకర్, పార్టీ



మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, వివిధ శాఖ అధికారులు మండల ప్రజాప్రతినిధులు, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

# సమ్మె సైరెన్ మోగించిన రేషన్ డీలర్లు

**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 3 ప్రభాతవార్త :** రేషన్ డీలర్ల జేఏసీ పిలుపుమేరకు స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ అధ్యక్షులు గట్టు మొగిలి ఆధ్వర్యంలో రేషన్‌డీలర్లు సమ్మె సైరన్ మోగించారు. ఈ మేరకు శనివారం మండలపరిధిలోని శివునిపల్లి గ్రామంలో వారు సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమకు రూ.30వేలు గౌరవ వేతనం



ఇవ్వాలని అన్నారు. లేనియెడల క్వింటాల్‌కు రూ.250 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హెల్త్ కార్డు, బీమా, లైసెన్స్ ఆతరేషన్ రెన్యువల్ చేయకుండా జీవితాంతం ఇవ్వాలని కోరారు. హమాలీ దిగుమంతికి క్వింటాల్‌కు రూ.12 తామే ఇస్తున్నామని అవి ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు. జాక్ పిలుపు మేరకు సమ్మె కొనసాగిస్తూ రేషన్‌షాపులు తెరవబోమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సింగపురం మోహన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సోమేశ్వర్, మండల అధ్యక్షుడు అయిత వీరేశం, పాలకుర్తి అధ్యక్షుడు చక్రునాయక్, జిల్లా నాయకులు నరేష్, అబ్బాస్, శ్రీధర్, అశోక్, మధు, కిరణ్, న్యాయం శోభారాణి, కవిత పాల్గొన్నారు.

## రైతు దేశానికి వెన్నుముకలాంటివాడు

### -జిల్లా స్టాండింగ్‌కమిటీ చైర్మన్ మారపాక రవి



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 3 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్1 క్లస్టర్ రైతువేదికలో మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం రైతుదినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి హాజరై మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రైతు బాంధవ్యుడు సీఎం కేసీఆర్‌అని, రైతు దేశానికి వెన్నముక అని సీఎం రైతు సంక్షేమానికి రైతుబంధు, బీమా, 24గంటల ఉచిత కరెంటు అందిస్తున్నారని తెలిపారు. మిషన్‌కాకతీయ ద్వారా రాష్ట్రంలోని చెరువులు, కుంటలను పునరుద్దరించి దేవాదుల ద్వారా వాటిని నింపి ఏడాదికి రెండుపంటలకు గాను మూడుకోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించే రాష్ట్రంగా పేరు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, నాగరబోయిన మణెమ్మ యాదగిరి,పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల్ని చేర్పించాలి




**పాలకుర్తి, జూన్ 3 ప్రభాతవార్త :** పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తేనే ఉన్నత విద్యావంతులు అవుతారని పాలకుర్తి సర్పంచ్ వి.యాకాంతరావు అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం శనివారం నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులందరు డోర్ టు డోర్ ప్రచారాన్ని నిర్వహిస్తూ పిల్లల ప్రత్యేక నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతూ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టిందని దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలలో ఒక్కరూపాయి ఖర్చు లేకుండా మెరుగైన విద్య లభిస్తుందని దీనిని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శోభారాణి, ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం పి.ఆంజనేయులు ఎస్‌ఎంసీ చైర్మన్ జీడి సమ్మయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ మహార్యాలీని విజయవంతం చేద్దాం

**పాలకుర్తి, జూన్ 3 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వీరశైవ లింగాయత్(బలిజ)లు అందరు విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయపరంగా ఎదగాలని ఉద్దేశంతో హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నేడు చేపట్టే మహార్యాలీని విజయవంత చేయాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సోమేశ్వర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ మన వీరశైవులందరిని కేంద్ర ప్రభుత్వంలోని ఓబీసీలో కలపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఫైనాన్షియల్ కార్పోరేట్ ఏర్పాటు కొరకు నూతన పార్లమెంట్ భవనంకు అనుభవ మండపం నామకరణం చేయాలని అన్నారు. రాష్ట్రంలోని వీరశైవులకోసం జిల్లా మండల గ్రామస్థాయిలో రుద్రభూమి కేటాయించాలని చేపట్టే మహార్యాలీకి వీరశైవులందరు(బలిజలు) పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దొమ్మాటి సాంబయ్య



**రఘునాథపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** మండలంలోని రామన్నగూడెం గ్రామానికిచెందిన రైతు మామిడి యాదగిరి (70) ప్రమాదవశాత్తు మృతిచెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. పరామర్శించిన వారిలో జిల్లా కార్యదర్శి రాపోలు రామ్మూర్తి, బుచ్చిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ఎడ్ల బండిపై రైతు వేదికకు వచ్చిన ఎంపీపీ



**ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన రైతు దినోత్సవం కార్యక్రమానికి ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, డిఆర్‌ఓ కె. రమాదేవి, తహసీల్దార్ ఎం. సత్యనారాయణ స్వామిలు ఎడ్ల బండి ఎక్కి రైతు వేదిక వద్దకు వచ్చారు. ఎడ్ల బండిపై వీరు వస్తుండగా అక్కడున్న రైతులు సంభ్రమాశ్చర్యాలకు గురై సంతోషం వ్యక్తం చేశారు.

## కొనసాగుతున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు



**చిల్పూర్, జూన్ 3 ప్రభాతవార్త :** చిల్పూర్ మండల రైతువేదిక వద్ద ఘనంగా రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు హాజరయ్యారు. చిల్పూర్, పల్లగుట్ట, కృష్ణాజీగూడెం, గ్రామాల రైతులు, మహిళలు, భారీ ఎత్తున ఎడ్లబండీలు, కోలాటాలతో ర్యాలీగా రైతువేదిక వద్దకు వచ్చి రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ సరిత బాలరాజు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సాగు దండగ అయితే నేడు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ పండగ అయ్యిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో విమల, ఎంపీడీవో వేణుగోపాల్, ఎస్ఐ వినయ్‌కుమారన, ఈవోపీఆర్‌డీ మధుసూదన్, సర్పంచ్‌రాజ్‌కుమార్, స్పెషల్ ఆఫీసర్ రామాచారి, సర్పంచ్ పుట్ట అంజని, రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ సాధం నర్సింహులు, ఉపసర్పంచ్ పిట్టల మహేందర్, రైతు కోఆర్డినేటర్లు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వీవోలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కరుణామయుడికి కడసారి వీడ్కోలు

**స్వగ్రామంలో సంద బాబు అంత్యక్రియలు**

**పలువురి నివాళులు, ప్రగాఢ సానుభూతి**

**ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :** సామాజిక సేవకులు, వార్త ములుగు టౌన్ రిపోర్టర్ సంద బాబు అంత్య క్రియలు ఆయన స్వగ్రామం అడవిరంగాపురంలో శనివారం జరి గాయి. సుమారు 10 సంవత్సరాలుగా ములుగు ప్రాంతంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంతో సేవ చేసిన కరుణామయుడికి జర్నలిస్టులు, అభిమానులు, గ్రామస్థులు, వివిధ పార్టీ నాయకులు నివాళులర్పించారు. గత 20 రోజుల క్రితం బాబు అమ్మ మరణించడం, తిరిగి సందబాబు మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటుగా పలువురు పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య, ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా, జిలా్ల సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, ములుగు బ్లాక్



కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ మేకల మహేందర్ తదితరులు ఉన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# రైతు బాంధవుడు సిఎం కేసిఆర్

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

*భూపాలపల్లి రూరల్, జూన్ 3, ప్రభాతవార్త*

రైతు బాంధవుడు సిఎం కేసిఆర్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. శనివారం భూపాలపల్లి మండలంలోని కొంపల్లి గ్రామంలో రైతు దినత్సోవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేశంలోనే అన్ని రంగాల్లో ముందున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. అన్ని వర్గాలను ఆదుకునేందుకు గాను అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. అనంతరం గ్రమాంలోనే నూతన సబ్‌సెంటర్‌ను




రైతు వేదికను వారు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్‌ఫర్సన్ కళ్లెపు శోభ-రఘుపతి రావు, మండల విద్యాఆసగర్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశాలత, ఎంపిడిఓ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం

*భూపాలపల్లి, జూన్ 03, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలో ఉచితంగా వేసవి కోచింగ్ క్యాంపును శనివారం సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపును బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఉచిత కోచింగ్ క్యాంపు 25 రోజుల పాటు నిర్వహిస్తున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్టినేటర్ పాక శ్రీనివాస్, కోచ్‌లు శరత్, తిరుపతి, శ్యాం, రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఆధార్ కేంద్రం పరిశీలన

*భూపాలపల్లి, జూన్03, ప్రభాతవార్త*




భూపాలపల్లి సబ్ పోస్టాఫీస్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంను శనివారం తపాల శాఖ అధికారులు పరిశీలన చేశారు. హన్మకొండ డివిజన్ అధికారి బానోత్ నందా ఆధార్ కేంద్రంను పరిశీలన చేసి నమోదు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బానోతు నందా మాట్లాడుతూ కొత్తగా అధార్ నమోదు చేసుకునే వారికి పూర్తి ఉచితంగా ఆధార్ నమోదు చేసుకోవాలని, 5 నుండి 15 సంవత్సరాలు దాటిన పిల్లలు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్టేడ్ పూర్తిగా ఉచితంగా చేయటం జరుగుతుందన్నారు. అధార్ తీసుకొని 10 సంవత్సరాలు దాటి ఎటువంటి అప్డెడ్ చేసుకొని వారు తమ ప్రస్తుత చిరునామా దృవీకరణ పత్రాలు ఆధార్‌తో తప్పనిసరిగా అప్డెడ్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్, పోస్ట్ మాస్టర్ ఖలీల్‌పాష తదితరులు పాల్గోన్నారు.

## హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ

*భూపాలపల్లి, జూన్03, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలంలోని కొంపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను శనివారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. కొంపల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్, 22 లక్షలతో నిర్మించిన రైతు వేదిక భవనంను ప్రారంభించారు. అనంతరం సీఎం సహాయ నిధి చెక్‌లను పంపిణీ చేశారు. ఎంపిపి మందల లావణ్యాసాగర్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎం విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.




## నేరేడుపల్లిలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**-పాల్గొన్న ఎంపిపి, మున్సిపల్ ఛైర్‌ఫర్సన్**

*భూపాలపల్లి రూరల్, జూన్ 3, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి లావణ్య, మున్సిపల్ ఛైర్‌ఫర్సన్ సెగ్గెం వెంకటరాణిలు పాల్గొన్నారు. ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహించి స్వరాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు.


## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

**-రూ.75వేల విరాళం అందజేత**

**-రూ.39వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

*చిట్యాల, జూన్ 3, ప్రభాతవార్త*

మండలంలోని చల్లగరిగ గ్రామంలో గౌడ కులస్థుల ఇలవేల్పు శ్రీ రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. గౌడ కులస్థులు భారీ సంఖ్యలో పాల్గొని హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ కులస్థులను చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం కుల సంఘ సభ్యులకు రూ.75వేలను విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిని గౌడ కులస్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం చల్లగరిగ, ముచినిపర్తి గ్రామాలకు చెందిన లింగమ్మ, కిషోర్ రెడ్డలకు మంజూరైన రూ.39వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి వెంట ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సగార్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్ కర్రె మంజుల-అశోక్ రెడ్డి, గౌడ సంఘం నాయకులు, కులస్థులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దశాబ్ది ఉత్సవాలలో..ఘనంగా రైతు దినత్సోవ వేడుకలు

**-ఒడితల, నైన్‌పాకలో ఎడ్లబండ్ల ర్యాలీలు**

**-బతుకమ్మ ఆటపాటలు..**

**-వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ దివాకర**

*చిట్యాల, జూన్ 3, ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలను రెండవ రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దశాబ్ది త్సువాలలో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మండలంలోని ఒడితల, నైన్‌పాక గ్రామాలలో వేడుకల సందర్భంగా భారీ ఎడ్లబండ్ల ర్యాలీలు నిర్వహించారు. మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు బతుకమ్మ ఆటపాటలతో వేడుకలను ఉత్సవ భరితంగా నిర్వహించారు. అనంతరం రైతు వేదికల్లో జరిగిన సమావేశాలలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సందేశమైన తెలంగాణ దేశానికి అన్నపూర్ణ సందేశమును చదివి అవగాహన కల్పించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అదనపు కలెక్టర్ దివాకర టియస్ హాజరయ్యారు. దశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, క్లస్టర్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, వైస్ ఎంపిపి నిమ్మగడ్డ రాంబాబు, క్లస్టర్ సర్పంచ్‌లు, రైతు సమన్వయ సమితి డైరెక్టర్‌లు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులుపాల్గొన్నారు.

## ఆర్‌డిటి సంస్థ ఔదార్యం..

**-బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ**

*చిట్యాల, జూన్ 3, ప్రభాతవార్త*

మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఆర్‌డిటి సంస్థ చేయూతనిచ్చింది. గ్రామానికి చెందిన తిరుపతి, చింతనిప్పుల దశరథం కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి సంస్థ ఔదార్యాన్ని చాటుకుంది. గ్రామ సర్పంచ్ చింతల శ్వేత-సుమన్ రిక్వెస్ట్ మేరకు సంస్థ వారికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేసినట్లు తెలిపారు. బాధితులకు ఒక్కో కుటుంబానికి 75కిలోల బియ్యం, 10కిలోల కంది పప్పు, 10కిలోల గోధుమలు, 12లీటర్ల ఆయిల్ ఇతన నిత్యావసర వస్తువులు పంపిణీ చేసినట్లు సంస్థ ఏరియా టీమ్ లీడర్ లక్ష్మయ్య, సిబ్బంది పద్మలు తెలిపారు. సర్పంచ్ శ్వేత-సుమన్, గ్రామస్థులు రాంబాబు, శ్రీనివాస్, జయమ్మ, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతు దేశానికి వెన్నుముక: మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి

మహబూబాబాద్, జూన్3, (ప్రభాతవార్త)

రైతు దేశానికి వెన్నుముక అని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల నుండి ఎడ్లబండ్లతో ర్యాలీగా జిల్లా కేంద్రంలోని ఏటిగడ్డతండా రైతువేధిక వద్దకు చేరుకున్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రైతుదినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కంటికిరెప్పలా కాపాడుకుంటూ నియోజకవర్గ ప్రజల అభివృద్ధే తన ధ్యేయంగా కృషిచేస్తున్నారని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకొని వారికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ వెంటనే పరిష్కార మార్గాన్ని చూస్తున్నారని అన్నారు. నా తెలంగాణ కోటి రతణాల వీణ అన్న దాశరథి కవి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిజం చేశారన్నారు. రైతులకోసం సీఎం కేసీఆర్ అనేక



సంక్షేమ పథకాలు పెట్టి రైతుపక్షపాతిగా నిలిచారన్నారు. అనేక ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ పంటలకు నీటిఎద్దడి లేకుండా చేశారన్నారు. విద్యుత్ వ్యవసాయ బావులకు 24గంటల నాణ్యమైన కరెంట్ అందించారు. రైతుబీమా ద్వారా ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే అతని పేరుమీద ఒక్క గుంట ఉన్నా అతనికి రూ.5లక్షల బీమా వచ్చేలా సిఎం కేసీఆర్ కృషిచేశారని అన్నారు. రైతుబంధు ద్వారా రైతులకు వ్యవసాయ పెట్టుబడి సహాయం కోసం రబీ సీజన్‌లో 5000, కరీఫ్ సీజన్‌లో 5000 ఇస్తున్నారని ఇది దేశంలో ఏ రాష్ట్రంలో లేదని ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతుందని, దేశానికే ఈ పథకం ఆదర్శంగా నిలువనుందని హర్షం వ్యక్తం చేశారు. రైతుపండించిన పంట గిట్టుబాటు ధర లేకుంటే వ్యవసాయ మార్కెట్‌లో నిల్వచేసుకునే సదుపాయం కల్పించారని అన్నారు. రైతుకు అవసరం ఉన్నప్పుడు వాటిపై రుణంలేని వడ్డి సదుపాయాన్ని కల్పించారన్నారు. ఐకెపి సెంటర్ల నుండి గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రైతులకు తెలియజెప్పి వారిలో చైతన్యాన్ని తీసుకరావాలని సూచించారు. పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతులను సన్మానించి వారికి భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి, తహశీల్దారు ఇమ్మానుయేల్, డిఏవో ప్రవీణ్, డిసిసిబి నోడల్ అధికారిణి రజిత, డిసిసిబి బ్యాంకు మేనేజర్ మధు, జాటోత్ రంగ్య, శేషారెడ్డి, మండల రఘు, రైతు కోఆర్డినేటర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి దిక్సూచి తెలంగాణ రాష్ట్రం

మరిపెడ, జూన్3, (ప్రభాతవార్త)

దేశానికి దిక్సూచి తెలంగాణ రాష్ట్రం అని రాష్ట్ర హైకాస్ చైర్మన్ మచ్చ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని బుర్హాన్‌పురం, తానంచర్ల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుభీమా పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించి బీడుభూముల మొత్తాన్ని



తెలంగాణ ప్రభుత్వం మాగాణి చేసిందని స్పష్టంచేశారు. దేశానికి అన్నంపెట్టే అన్నపూర్ణగా అభివృద్ధి సాధించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మండలపార్టీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ దిగజార్ల శ్వేతముకేష్, ఎవో బోడ వీరాసింగ్ తదితరులు పాల్గొన్నారు.



-హాకా చైర్మన్‌కు నిరసన సెగ:

కాగా అనంతరం తానంచర్ల వార్డుమెంబర్ జ్యోతి, మరికొంతమంది మహిళల పట్ల మచ్చ శ్రీనివాస్‌రావు వ్యవహరిస్తున్న తీరు బాగాలేదంటూ మహిళలు, యువకులు ఆందోళన చేస్తూ శ్రీనివాసరావు గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. సిఐ సాగర్ ఆందోళనకారులకు నచ్చచెప్పి ఆందోళనను విరమింపజేశారు. అనంతరం సభను ముగించారు.

# బీడు భూములను మాగాణిచేసిన భగీరధుడు కేసీఆర్

కురవి, జూన్3, (ప్రభాతవార్త)

కాళేశ్వరం జలాలతో కర్షకుల కన్నీరు తుడిచి బీడుభూములను సైతం మాగాణిగా చేసిన అపర భగీరధుడు సీఎం కేసీఆర్ అని మహబూబాబాద్ ఎంపి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని నేరడ గ్రామంలో రైతువేదికలో రైతుదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గుండోజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపి మాట్లాడుతూ.. ఎరువులకై అరువులు చేయకుండా రైతు గోస తీర్చి అన్నదాతకు అండగా నిలబడింది తెలంగాణ ప్రభుత్వం అని



అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతుభీమా పథకాలు ప్రవేశపెట్టి రైతుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు పద్మావతి, సొసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, సర్పంచ్‌లు రాంరెడ్డి, మంగిలాల్, అమిరిబాయి, కౌసల్యకిషన్, ఎంపిటిసి పోతుగంటి వెంకన్న, డిఎవో ఛత్రునాయక్, ఎవో మంజుఖాన్, మాజీ ఆలయ చైర్మన్ రామునాయక్, రైతుకోఆర్డినేటర్లు చింగ్యనాయక్, మల్సూర్‌నాయక్, జాని, ఎతు శ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షుడు మల్లెపాక మధు, ఉపసర్పంచ్ హేమంత్, కృష్ణారెడ్డి, రవీందర్, నాగరాజు, వెంకన్న, విష్ణువర్ధన్, కాంతయ్య, నబి, సందీప్, యాకయ్య, నరేష్, రమణ, ప్రసాద్, నాగరాజు, మధు, ఎఈవో రాజేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌డీలర్ల సమ్మెను విజయవంతం చేయాలి

మరిపెడ, జూన్3, (ప్రభాతవార్త)

రేషన్‌డీలర్ల సమస్యలు పరిష్కరించాలని జూన్ 3నుండి తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని డిలర్ల సంఘం మండల అధ్యక్షుడు భూక్య కిషన్ పిలుపునిచ్చారు. శనివారం తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆయన మాట్లాడుతూ.. రేషన్‌డీలర్లు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికై తలపెట్టిన రేషన్‌డీలర్ల సమ్మెను డీలర్లు ఐక్యంగా ఉండి విజయవంతం చేసి హక్కులను సాధించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు మల్లయ్య, శ్రీను, లింగమూర్తి, రామన్న, దాసయ్య, నర్సింహరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

-----



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కొనసాగుతున్న బడిబాట



మహబూబాబాద్ రూరల్, జూన్3, (ప్రభాతవార్త)

ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాధాపురం గ్రామంలో ఉపాధ్యాయులు సర్పంచ్ బొబ్బ పద్మావెంకటరెడ్డితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతోపాటు, ఉన్నతమైన విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సురాక్షదివాస్‌ను విజయవంతం చేయాలి

మహబూబాబాద్, జూన్3, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సురక్షా దినోత్సవ వేడుకలలో జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ కోరారు. సురక్షా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయమే పోలీస్ వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఎన్‌టిఆర్ స్టేడియం నుండి తహశీల్దారు కార్యాలయం వద్ద ర్యాలీ ముగుస్తుందని అన్నారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోలీసుల పనితీరును సూచించే విధంగా పోలీస్ శాఖలో వినియోగిస్తున్న సాంకేతిక విశిష్టతను తెలియపరుడం, ఐటిసెల్ సందర్శించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే



మహబూబాబాద్, జూన్3, (ప్రభాతవార్త)

మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డు అనంతారంకు చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు గున్నమల్ల తిరుపతి వివాహానికి శనివారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హాజరై నూతన దంపతులకు పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు యాళ్ల మురళీధర్‌రెడ్డి, బూర్ల ప్రభాకర్, చింటు, జెన్న నవీన్, రాంబాబు, భరత్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్3, (ప్రభాతవార్త)



ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5,6వ తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి భట్టు చైతన్య అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభలకు విప్లవ సినినటుడు, నిర్మాత, దర్శకుడు ఆర్ నారాయణమూర్తి హాజరవుతున్నారని యువకులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విజయ్, సుష్మత్, దిలీప్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం దండుగ కాదు, పండుగ అని నిరూపించిన నాయకుడు ముఖ్యమంత్రి కేసిఆర్

**-ఎమ్మెల్యే రెడ్యానాయక్**

నర్సింహులపేట, జూన్ 3, ప్రభాతవార్త



వ్యవసాయం దండుగ కాదు, పండుగ అని నిరూపించిన మహా నాయకుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాల్లో బాగంగా నిర్వహిస్తున్న రైతు దినోత్సవంనకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై మాట్లాడుతూ....గత ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం చేయాలంటే బారంగా మారేదని, తెలంగాణ తెచ్చుకున్న తరువాత ముఖ్యమంత్రి కేసిఆర్ ముందు చూపుతో 10సంవత్సరాల్లోనే వ్యవసాయం అంటే పండుగా అని రైతులను ఉత్తేజపరుస్తున్న మహానీయుడుగా కేసిఆర్ చరిత్రలో ఎల్లకాలం గుర్తిండిపోతారన్నారు. వ్యవసాయంలో రైతులకు అనేక సంక్షేమాలు అమలు చేస్తున్నారన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు జొన్నగడ్డ యాదలక్ష్మి, ఎంపిటీసి పాతూరి మదు, రైతు బందు జిల్లా సభ్యులు తోట సురేష్, మండల రైతు బందు కోఆర్డీనేటర్ ఎల్లు మాదుసూదన్‌రెడ్డి, ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి, ఏఓ ఖాన్, రైతు సంఘం సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, ఏఈఓ రామకృష్ణ, కరిష్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా రైతు దినోత్సవం

ఇనుగుర్తి, జూన్ 3, ప్రభాతవార్త



తెలంగాణ దశాబ్ద ఉత్సవాలను పురస్కరించుకుని ఉమ్మడి మండల గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు బతుకమ్మలు, ఎడ్లబండ్లతో పెద్ద భస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి బొడ్రాయి మీదుగా స్థానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి అధ్యక్షతన ఏఈఓ మురళి నేతృత్వంలో ర్యాలీగా రైతు వేధిక వద్దకు వచ్చి రైతు దినోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిఈ శికుమార్ విచ్చేయగా పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న హాజరై మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమంకోసం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల కోసం మిషన్ కాకతీయ, 24గంటల నిరంతర విద్యుత్, రైతు బంధు, రైతు బీమా వంటి అనేక సంక్షేమాలను అమలుపరుస్తూ రైతులను రాజుగా చేస్తున్నారన్నారు. తెలంగాణ రాకముందు ఇనుగుర్తి క్లస్టర్‌లో కేవలం 980 ఎకరాల సాగు మాత్రమే ఉండెదని, కానీ నేడు 2554 ఎకరాల సాగు అవుతుందన్నారు. 34మందికి రైతు బీమా రూ.1కోటి 70లక్షలు నామిని ఖాతాల్లో జమచేయ పడ్డాయన్నారు. అనంతరం మండలంలోని అయ్యగారిపల్లి సర్పంచ్ మామిడి శోభన్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ అబిద్ అలీ, సర్పంచ్‌లు బానోతు రామన్న, జాటోతు అరుణ హరిచంద్రు, భారాస గ్రామపార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య, గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి గండు రామన్న, ఎంపిటీసి పింగిలి రజిత శ్రీనివాస్, తమ్ముడపల్లి రజినికుమార్, మాలోతు మంజుల మంగ్యానాయక్‌లతోపాటు వివిద గ్రామాల ఉపసర్పంచ్‌లు గుండ్రపెల్లి దేవేందర్, మద్దికుంట్ల వెంకన్న, గుగులోతు నరేందర్, బోజ్య, మంగ్యానాయక్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, రైతులు, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లిలో రైతు దినోత్సవం

ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా మల్లంపల్లి గ్రామంలోని రైతు వేదిక లో రైతు దినోత్సవం ఒక పండుగ వాతావరణంలో ఏఈఓ సాయి కుమార్ అధ్యక్షతన శనివారం జరుపుకున్నారు. ములుగు ఏడిఏ శ్రీపాల్ హాజరై ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు వివరించారు. వ్యవసాయంలో రైతులకు 10 సంవత్సరాలలో సాధించిన విజయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ములుగు డివిజన్ చైర్మన్ చంద చక్రపాణి, స్థానిక సర్పంచ్ చంద కుమారస్వామి, ఎంపీటీసీలు మాచర్ల ప్రభాకర్, జన్నారపు శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, మరియు రైతులు పాల్గొన్నారు.

## బాబు కుటుంబ సభ్యులకు బాదం పరామర్శ

**-కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం**

ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :



సామాజిక కార్యకర్త, వార్త టౌన్ రిపోర్టర్ సంద బాబు మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ గ్రామానికి వెళ్లి ఆయన పార్ధివ దేహానికి నివాలులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంద బాబు నిజమైన సామాజిక ఉద్యమకారుడని, ఆయన మృతి సమాజానికి తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆయన, అధైర్య పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, పీఏసీఎస్ డైరెక్టర్ బైకాని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ రన్‌లో పాల్గొనండి

**- ఏసీపీ సంపత్ రావు**

నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త



తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకుని జూన్ 12వ తేదీన పోలీస్ రన్ నిర్వహిస్తున్నట్లు నర్సంపేట ఏసీపీ సంపత్ రావు తెలిపారు. నర్సంపేట పట్టణంలో నెక్కొండ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పోలీస్ రన్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి ఉత్సాహవంతులైన యువతీ యువకులు నర్స ంపేట పట్టణం, మండలంలోని గ్రామాల నుండి పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోలీస్‌రన్‌లో పాల్గొంటున్న యువతీ యువకులు టీ షర్టు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో పోలీసు రన్‌లో పాల్గొనే యువతీ యువకులు ఈ క్రింది గూగుల్ ఫామ్ నింపి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొని పోలీస్ రన్‌ని విజయవంతం చేయగలరని కోరారు.




## మూత్రశాలలు, వాషింగ్ ట్యాప్‌ల నిర్మాణం

నెల్లికుదురు, జూన్ 3, ప్రభాతవార్త




మండలంలోని మునిగలవీడు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం 1.20లక్షలతో ఎన్‌జిఓ హైద్రాబాద్ యూత్ అసెంబ్లీ సెషన్..12కు చెందిన వారిచే నిర్మాణం చేపట్టిన మూత్రశాలలు, వాషింగ్ ట్యాప్‌ల నిర్మాణంను స్థానిక ఎంపి మాలోతు కవిత, ఎంపి స్నేహితురాలు హరితమ్మ చేతుల మీదుగ స్థానిక సర్పంచ్ పల్లాని నవీన్‌రావు, ఎచ్ఎం గంగాధర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఎంపి కవిత ప్రసంగించిన అనంతరం స్థానిక సర్పంచ్ నల్లాని నవీన్‌రావు పాఠశాలకు ఉపకారం చేసిన యూత్ నిర్వాహాకులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రితీష్‌రెడ్డి, కటికనేని నిహాల్‌రెడ్డి, వైస్ చైర్మెన్ ఆతిద్య, సుజుల్, ప్రాడక్ట్ చైర్మెన్ లాస్య, గ్రామ నాయకులు నల్లాని ప్రవీన్‌రావు, గట్టు ప్రభాకర్, పాఠశాల అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మృత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

దంతాలపల్లి, జూన్3, ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన నెమ్మది వెంకన్న, వెంకటమ్మ, శిరీషలు ఇటీవల జరిగిన తిరుపతి రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించారు. అలాగే కాంగ్రెస్ డోర్నకల్ బాధ్యులు రామచంద్రునాయక్, బిజెపి నాయకులు వద్దిరాజు రాంచందర్‌రావు మృతులకు పూలమాలతో నివాళులు అర్పించి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం అన్నారు. వారి కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్లు, ఎంపిపి ఓలాద్రి మల్లారెడ్డి, కోఆపరేటివ్ సబ్యులు సంపెట రాము, సర్పంచ్ రవీందర్, పలు గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, బిజెపి నాయకులు చీకటి మహేష్, అంకం సోమేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్‌కు తగిన గౌరవం ఇస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

## అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సత్యవతి



**గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు తెలంగాణాలోని బిఆర్ఎస్ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తున్నదని, అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సిఎం కెసిఆర్ పని చేస్తున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమశాఖ మ ంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మండలంలోని బొద్దుగొండ గ్రామంలో అక్కడి సర్పంచ్, అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మ ంత్రి మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన సచివాలయానికి బిఆర్ అంబేడ్కర్ పేరు పెట్టడమే కాకుండా 125 అడుగుల ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రపంచానికే తలమానికంగా తెలంగాణా ప్రభుత్వం నిలిచిందన్నారు. అంబేడ్కర్ ప్రసాదించిన రాజ్యాంగం వల్లనే సామాను ్యడు కూడా నేడు సమాజంలో గౌరవంగా తలెత్తుకొని బ్రతికే అవకాశం లభిస్తున్న ్నదన్నారు. అంబేడ్కర్ స్వ రాష్ట్రమైన మహారాష్ట్రలో కూడా ఇవ్వని గౌరవాన్ని తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్నదని, సిఎం కెసిఆర్ అంబేడ్కర్‌ను దేవుడిలా కొలుస్తున్నాడని అన్నారు. విగ్రహావిష్కరణకు ముందు బతుకమ్మ పాటలు, ఆటలతో మహిళలు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుజాత, జెడ్పీటీసి సుచిత్ర, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, సర్పంచ్‌లు ముక్కా లక్ష్మణ్‌రావు, పిన్నింటి సుధాకర్‌రావు, ఎంపిటిసి కవిత, బొద్దుగొండ, కొల్లాపురం అంబేడ్కర్ యువజన సంఘాల అధ్యక్షులు కొట్టె రంజిత్‌కుమార్, తూళ్ల వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, పలు ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు బియ్యం పంపిణీ



**గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త**

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పుట్టినరోజును పురస్కరించుకొని పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో బిఆర్ఎస్ నాయకులు పేదలకు బియ్యం పంపిణీ చేశారు. గూడూరుకు చెందిన కాపిడి శ్రీపాల్‌రెడ్డి సహకారంతో మొత్తం 40 మంది పేదలకు జెడ్పీ ్రకోఆప్షన్ సభ్యుడు కాసిం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డిల చేతుల మీదుగా బియ ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి రహీంతో పాటు ఆ పార్టీ నాయకులు నూకల సురేందర్, కాల్నాని వేణుమాధవరెడ్డి, కటార్‌సింగ్, రామన్ననాయక్, ఎదునూరు వెంకన్న, పెసరి శివ, సురేష్‌నాయక్, ఎల్లయ్య, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాశిందేవిపేటలో రైతు దినోత్సవ ర్యాలీ

**ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కాశిందేవిపేట గ్రామంలో కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఏఈఓ ఆయేషా పర్వీన్ ఆధ్వర్యంలో రైతులు, అధికారులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి రైతు వేదిక వద్దకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేసిన సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎమ్డీ. ఇక్బాల్ హుస్సేన్, స్పెషలాఫీసర్ ఆర్. నరేష్, ఎస్. భరణి ప్రసాద్, రైతు బంధు కో ఆర్డినేటర్ దుగ్యాల సలేందర్ రావు, ఏటిఎంఏ డైరెక్టర్ ఎమ్డీ. అంకూస్, పీఏసీఎస్ వైస్ ప్రసిడెంట్ మల్లి రాజు, పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఎల్. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## షాట్ సర్క్యూట్‌తో పాక్షికంగా రైస్‌మిల్లు దగ్ధం

**నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త**

పట్టణంలోని మాదన్నపేట రోడ్డులో గల సుగుణ రైస్‌మిల్లు శనివారం విద్యుత్ షాట్ సర్క్యూట్ జరిగింది. రైస్‌మిల్లు నిర్వాహణ కార్యాలయంలో ఫర్నిచర్‌తో పాటు రూపాయలు లక్షయాభైవేల నగదు మంటల్లో కాలిపోయింది. కొంత మేర ధాన్యం బస్తాలు కూడా దగ్ధమయ్యాయి. సుమారు 15 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు రైస్ మిల్లు యజమాని సాంబయ్య తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

### -గణపురం మండలంలో విషాధం



**గణపురం, జూన్ 3, ప్రభాతవార్త**

ఇసుక ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి చెందిన ఘటన గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన వీరవనేని సంతోష్ కుమారుడు రాంచరణ్ కిరాణం సామాగ్రి కోసం బైక్‌పై వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో చెల్పూర్ హైస్కూల్ వద్ద ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టింది. స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. బాలుని మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

## మిర్చి విత్తనాలు అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు

### -రైతు బంధు సమితి ములుగు జిల్లా కోఆర్డినేటర్ పల్లా బుచ్చయ్య



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

జిల్లాలోని కన్నాయిగూడెం, వాజేడు, ఏటూరునాగారం, మంగపేట, వెంకటాపూర్ మండలాల్లోని ఫర్టిలైజర్ నిర్వాహకులు మిరప విత్తనాలను అధిక రేట్లకు విక్రయిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ పల్లా బుచ్చయ్య అన్నారు. అధిక రేట్లకు మిరప విత్తనాలు విక్రయిస్తే ఫర్టిలైజర్ లైసెన్సు, రద్దు చేయ్యడమే కాకుండా పిడి యాక్ట్ కేసులుఏ పెట్టేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అలాగే కన్నాయిగూడెం మండలంలో మిరప విత్తనాలు, నిల్వలు ఉంచి అధిక రేట్లకు విత్తనాలు అమ్ముతున్నారని పుకార్లు వస్తున్న నేపథ్యంలో అగ్రికల్చర్ అధికారులు, పోలీసు, టాస్క్ ఫోర్స్, విజిలెన్స్ అధికారులు విత్తనాల నిల్వలపై దాడులు నిర్వహించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

## ఏమి సాధించారని సంబురాలు



**గంగారం, జూన్ 3, ప్రభాతవార్త**

తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవతున్న తరుణంలో ఏమి సాధించారని బిఆర్ఎస్ పాలకులు సంబురాలు జరుపుకుంటున్నారని సిపిఐఎంఎల్ ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రశ్నించారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా దివస్ కార్యక్రమంలో చేపడుతున్న ఆందోళనల్లో భాగంగా శనివారం గంగారం తహసిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలు, కోరికలు పూర్తిస్థాయిలో నెరవేర్చని సిఎం కెసిఆర్ ఎందుకు ఈ సంబురాలు జరుపుతున్నారో చెప్పాలన్నారు. 1200 మంది తెలంగాణ యువకుల బలిదానంతో ఏర్పడిన రాష్ట్రంలో అధికారం చేపట్టిన కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు ఎండమావిలా మిగిలిపోయాయన్నారు. అర్హులైన పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, పూర్తిగా రైతు రుణమాఫీ చేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కాం ట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులర్ చేయాలని, అర్హులైన పేదలందరికి సొంత ఇల్లు కొరకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఆర్థికసాయం అందివ్వాలని, ధరణిలో ఉన్న అవకతవకలను సరి చేసి సమగ్ర భూ సర్వే జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ములుకూరి జగ్గన్న, సంయుక్త మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్, ఎంపిటిసి పూనెం రామక్క, సర్పంచ్ వసంతనాగేశ్వర్‌రావు, నాయకులు ఈక భిక్షం, కురుసం రంగయ్య, జోగ రామయ్య, బుచ్చిరాములు, ప్రశాంతక్క పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

**గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త**

గూడూరుకు చెందిన పొన్నోజు వీరబ్రహ్మచారి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను విశ్రాంత ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి వెంకన్న, ఒన రమేష్, నీలం సతీష్ పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు తీర్చడంలో విఫలం



**గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త**


గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలు తీర్చడంలో బిఆర్ఎస్ పాలకులు విఫలమయ్యారని బిజెపి గిరిజన మోర్చా రా ష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ ఆరోపించారు. మండలంలోని గాజులగట్టు శివారు కొత్తతండాను శనివారం ఆయన సందర్శించి అక్కడి సమస్యల గురించి తండావాసులను అడిగి తెలుసుకున్నారు. తండాకు కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేకపోవడం విచారకరమని, తండాల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం దిశగా చిత్తశుద్ధితో రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాంబాబు, వెంకన్న, ప్రవీణ్, నరేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## భూ తగాదాలో కేసు నమోదు

**చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త**

భూ తగాదాలో గొడవ పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండాకు చెందిన అజ్మీర రవి అయినటువంటి అజ్మీర రాంధన్ ఇతని భార్య మంగమ్మలు భూ తగాదాలో గొడవ పడ్డారన్నారు. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో వారి ఇరువురు దాడికి యత్నించారన్నారు. కాగా బాధితుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# రైతు శ్రేయస్సే రాష్ట్ర అభివృద్ధికి నాంది



### రాష్ట్ర మంత్రి దయాకర్‌రావు

**తొర్రూరు రూరల్, ప్రభాతవార్త:**
రైతు లేకుంటే మానవ మనుగడ శూన్యం అని, కష్టకాలంలో రైతును కాపాడుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కంటాయపాలెం, అమ్మాపురం గ్రామాల్లోని రైతువేధికలో ఏర్పాటు చేసిన రైతుదినోత్సవంలో కలెక్టర్ శశాంకతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రైతుల శ్రేయస్సే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలతో రైతులను కంటికిరెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. కాళేశ్వర ప్రాజెక్టును నిర్మించి కోటి ఎకరాలను అదనంగా సాగులోకి తెచ్చి 24గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తూ రైతుబంధు పెట్టుబడితో రైతాంగాన్ని ప్రొత్సహిస్తున్న ప్రభుత్వం దేశంలో తెలంగాణ మాత్రమే అన్నారు.



మూడుకోట్ల టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేసి దేశానికే ధాన్యగారంగా రాష్ట్రం పెరొందుతుందని, వరిపంట పండించడంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. తెలంగాన వస్తే ఎం వస్తది అన్న 9సంవత్సరాల అభివృద్ధే నాంది అన్నారు. జిల్లాలో సాగువిస్తీర్ణం పెరిగిందని, వినూత్న వ్యవసాయ పద్ధతుల్లో రైతంగానికి ప్రభుత్వం విశిష్ట కృషి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతుసమితి కోఆర్డినేటర్లు, ఆర్డివో రమేష్, తహశీల్దారు నాగేంద్రప్రసాద్, ఎవో కుమార్, ఎఈవోలు, పంచాయతీ కార్యదర్శులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి హాస్పిటల్‌ను సీజ్ చేసిన ఆరోగ్య శాఖాధికారి



**ప్రభాతవార్త -హన్మకొండ**
హనుమకొండ కాకాజీ కాలనీలోని గాయత్రి హాస్పిటల్ వారు అనుమతులు లేకుండా అబార్షన్లను నిర్వహిస్తున్నారని క్రైమ్ నెంబర్ 131/2023 మేరకు జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మదన్మోహన్ రావు ఆధ్వర్యంలో గాయత్రి హాస్పిటల్‌ని సోదా చేసి అందుబాటులో ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకొని హాస్పిటల్‌ని సీల్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యాకుబ్ పాషా, మడికొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి వేణు, సబ్ ఇన్స్పెక్టర్ ఈ నరసింహారావు, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్న కుమార్, సిహెచ్ఓ మాధవరెడ్డి, హనుమకొండ గిరిదావర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పు



### మంత్రి సత్యవతి రాథోడ్

**గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త**
రైతు పక్షపాతిగా ఉన్న సిఎం కెసిఆర్ తెలంగాణా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించారని గిరిజన, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత యవతిరాథోడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో రెండవరోజైన రైతుదినోత్సవంలో భాగంగా మండలంలోని బొద్దుగొండ గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఒకప్పుడు తెలంగాణ ప్రాంతంలో అన్నమో రామచంద్ర అని భాధపడిన రైతు నేడు దేశానికే అన్నదాతగా నిలిచాడన్నారు. నాణ యమైన కరంటుతో పాటు పంట పెట్టుబడులు ఇస్తున్న ప్రభుత్వం సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతున్నదన్నారు. రైతుబంధు ఇవ్వడమే కాకుండా ప్రకృతి వైపరీతా యలకు పంటలను నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తున్న ప్రభుత్వం దేశంలోని ప్రత్యేకతను సంతరించుకున్నదన్నారు. రైతుకు మద్దతు ధర రావాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఇంకా మిగిలి ఉన్న ధాన్యాన్ని రెండు రోజుల్లో మిల్లులకు తరలిస్తామన్నారు. స్టోరేజి ఇబ్బంది, లారీల అందుబాటు, హమాలీల సమస్యల కారణంగా ధాన్యాన్ని తరలించే విశయంలో కొంత ఇబ్బంది ఎదరవుతున్నప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్, ఎమే మ్మెల్యేలతో నిత్యం మానిటరింగ్ చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అయితే కొంతమంది కావాలని ధానా యన్ని తగలబెడుతున్నారని, ఇది మంచి పద్దతి కాదని, తమకు ఎక్కువైతే ఎవరికైనా పేదలకు దానం చేయాలని మంత్రి సూచించారు. ఒకప్పుడు వ్యవసాయం దండుగ అన్న చోటనే పండుగ చేసుకుంటున్నామన్నారు.

మహబూబాబాద్ జిల్లాలో గతంలో 1.90 లక్షల ఎకరాలు మాత్రమే సాగులో ఉండేదని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినతర్వాత ఇప్పుడు 4.50 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారన్నారు. యాసంగిలో అకాల వర్షాల వల్ల జిల్లాలో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం కింద 11.65 కోట్లు విడుదల చేసిందని, దీని ద్వారా 26వేల పైచిలుకు రైతులు లబ్ధిపొందనున్నారన్నారు. బొద్దుగొండ రైతువేదికకు వెళ్లే దారిని సిసిరోడ్డుగా అభివృద్ధి చేసేందుకు తన సిడిపి నుండి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన మంత్రి ఆ గ్రామ పంచాయతికి అవార్డు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ శశాంక, ఎంపిపి సుజాత, జెడ్పీటీసి సుచిత్ర, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసిం, సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు, ఎంపిటిసి కవిత, డిఎఓ ఛత్రునాయక్, హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ, తహసిల్దార్ అశోక్‌కుమార్, క్లస్టర్ పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రైతు దినోత ్సవాన్ని బొదు ్దగొండలో పండుగా వాతావరణంలో జరుపుకున్నారు. కోలాటాలు, బోనాలతో మంత్రి, ఎమ్మెలే ్య, కలెక్టర్‌తో పాటు అధికారులకు ఘన స్వాగతం పలికారు.

### గూడూరులో ఎమ్మెల్యే శంకర్‌నాయక్...

గూడూరు శివారు వడ్డెరిగూడెం రైతువేదికలో నిర్వహించిన రైతు దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రైతు సంక్షేమం కొరకు కెసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదేళ్ల కాలంలో కోవిడ్ మహమా ్మరి కారణంగా రెండేళ్లు ఇబ్బందులు పడినప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వెనుకడుగు వేయాలేదన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించి ఆదిరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిపి సుజాత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, డిటిడిఓ ఎర్రయ్య, మండల వ యవసాయాధికారి రాకేష్, క్లస్టర్ పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని భూపతిపేట రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డితో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు. పొనుగోడు, గుండెంగ రైతువేదికల్లో కూడా రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు క్లస్టర్ల పరిధిలో 24 మంది రైతులను ఉత్తమ రైతులుగా గుర్తించి వారిని ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు.

# పర్యాటక పనులను వేగవంతం చేయాలి

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, జూన్ 3 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలంలో చేపట్టే పర్యాటక పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని వల్మిడి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి గుట్టపైన జరుగుతున్న టూరిజం పనులు పరిశీలించి త్వరితగతిన అభివృద్ధి పనులను పూరినత చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా నిధులు కేటాయించారని ఆయన అన్నారు. పాలకుర్తి బమ్మెర వల్మిడి ప్రాంతాలను కలుపుతూ టూరిజం



హబ్‌గా మారుస్తున్నట్లు ఆయన చెప్పారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
భూపాలపల్లి టౌన్, కాళేశ్వరం,
మహదేవ్‌పుర్
జనగామ జిల్లా
జాఫర్‌ఘడ్, స్టేషన్‌ఘన్‌పూర్, తరిగొప్పుల,
దేవరుప్పల, నర్మెట, పాలకుర్తి రూరల్
మహబూబాబాద్ జిల్లా
తొర్రూరు టౌన్, దంతాలపల్లి, పెద్దవంగర
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364